## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్‌కు ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను నమకూర్చుగాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ


بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

సంపుటి: **10**
సంచిక : **36**
వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadr.in

**04 సెప్టెంబర్ 2025 క్రీ, శ.    04 తబూఖ్ 1404 హి, శ.**
**11 రబీఉల్ అవ్వల్ 1447 హి,ఖ.**


## పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు

یُرِیۡدُوۡنَ اَنۡ یُّطۡفِـُٔوۡا نُوۡرَ اللّٰہِ بِاَفۡوَاہِہِمۡ وَیَاۡبَی اللّٰہُ اِلَّاۤ اَنۡ یُّتِمَّ نُوۡرَہٗ وَلَوۡ کَرِہَ الۡکٰفِرُوۡنَ ﴿۳۲﴾

**అనువాదం:** వారు అల్లాహ్ తేజస్సును తమ నోటి ఊదులతో ఆర్పివేయాలని చూస్తుంటారు. మరియు అల్లాహ్ (అన్ని ఇతర పనులను) ఖండిస్తుంటాడు. అవిశ్వాసులు ఎంత అయిష్ట పడినప్పటికి అల్లాహ్ తన తేజస్సును పరిపూర్ణం చేయును. **(తౌబఅ:32)**

**అల్లాహ్ సాంప్రదాయమేమనగా, అవతార పురుషులు బాధించబడుతారు, దు:ఖించబడుతారు, కష్టాలపైన కష్టాలు వారికి వస్తాయి. అవి వారిని నాశనం చేయడానికి కాదు, నిజానికి దేవుని సహాయంను పొందడం కోసం.**

---

### హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:

అల్లాహ్ సాంప్రదాయమేమనగా, అవతార పురుషులు బాధించబడుతారు, దు:ఖించబడుతారు, కష్టాలపైన కష్టాలు వారికి వస్తాయి. అవి వారిని నాశనం చేయడానికి కాదు, నిజానికి దేవుని సహాయంను పొందడం కోసం. ఈ కారణం చేతనే హుజూర్ (స) గారి మక్కా జీవిత కాలం మదీనా జీవిత కాలం కంటే ఎక్కువగా ఉన్నది. ఈ క్రమంలోనే హుజూర్ (స) మక్కాలో 13 సంవత్సరాలు జీవించారు. మదీనాలో 10 సంవత్సరాలు జీవించారు. ఖుర్‌ఆన్ సూక్తి ద్వారా తెలియున దేమనగా, ప్రతి ప్రవక్త, ప్రతి అవతార పురుషుడితో అల్లాహ్ తాలా ఈ విధముగానే ప్రవర్తించాడు. మధ్య కాలంలో బాధించబడ్డారు. మోసగాడు, ద్రోహి, వ్యాపారస్థుడు అని ఎన్నో ఎన్నో పేర్లతో పిలువబడ్డారు. వారిని పిలువని చెడు పేరుయే లేదు. ఆ ప్రవక్తలు, అవతార పురుషులు అన్ని రకాల ఇబ్బందులను భరిస్తుంటారు. దు:ఖాలన్నింటిని ఓర్పుకుంటారు. కాని హద్దు మీరినప్పుడు, మానవజాతి పట్ల సానుభూతిని వ్యక్తపర్చుడం కోసం రెండవ శక్తి బహిర్గతమవడం ప్రారంభిస్తుంది. ఇలాగే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కూడ చాలా రకాలుగా బాధించడం జరిగింది. ఎన్నో రకాల చెడు పేర్లతో పిలువడం జరిగింది. చివరికి వారు ఎక్కువ శ్రద్ధను చూపారు. తీవ్ర స్థాయికి చేరింది. **ఇస్తఫ్తహూ** లో తెల్పినట్లుగా. ఫలితం **వ ఖాబ కుల్లు జబ్బారిన్ అనీద్** లా వచ్చింది. అలా దుష్టులందరు, వారి దుష్టత్వములన్నియు అంతమైపోయాయి. ఇలాంటి శ్రద్ధ వ్యతిరేకుల వ్యతిరేకత తీవ్రమైనప్పుడు మాత్రమే కల్గుతుంది. ఎందుకనగా ఒకవేళ మొదట్లోనే కల్గినచో శత్రువులు త్వరగా నాశనమైపోతారు. మక్కా జీవితంలో అల్లాహ్ సన్నిధిలో మోకరిల్లడం, ఆర్తనాధాలతో ఆర్జించడం వంటివి అట్టి తీవ్ర స్థాయి వరకు చేరుకున్నాయి. వాటిని చూసేవారి, వినే వారి శరీరాలు కనిపించిపోయేవి. కాని చివరికి మదీనా జీవితపు ప్రభావంను చూడండి. దుష్టత్వములో తలమునకలైన వారు, హత్యలు, పారిపోయేటట్లు పన్నాగాలు చేయువారందరు నాశనమైపోయారు. మిగిలిన వారు వారి ముందు విధేయతతో, వినమ్రతతో తమ తప్పులను అంగీకరిస్తూ క్షమించమని అభ్యర్థించుకున్నారు.

**(మల్ఫూజాత్ సంపుటి 2, పేజి 63, ఎడిషన్ 2018)**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

■ అబుల్ అస్వద్ ఇలా ఉల్లేఖించారు. నేను మదీనాకు వచ్చాను. అప్పటికే అక్కడ ఒక విషగాలి వ్యాపించింది. ప్రజలు చాలా ధారుణంగా మరణిస్తున్నారు. నేను హజ్రత్ ఉమర్ రజి వద్ద కూర్చున్నాను. అంతలోనే ఒక జనాజ మా ముందు నుండి వెళ్ళినది. ఆ మృతుడిని ప్రశంసించడం జరిగింది. హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. అతడికి వర్తించినది. అంతలోనే మరొక జనాజ మా ముందు నుండి వెళ్ళినది. ఆ మృతుడిని కూడ ప్రశంసించడం జరిగింది. హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. అతడికి వర్తించినది. ఆ తరువాత మూడవ జనాజ మా ముందు నుండి వెళ్ళినది. అతనిని దూషించడం జరిగింది. హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు అతడికి వర్తించినది. అందుకు నేను ఓ అమీరుల్ మోమినీన్! ఈ వర్తించినది ఏమిటి? అని అడిగాను.

అందుకు వారు రజి ఇలా అన్నారు. దైవ ప్రవక్త (స) పలికినట్లుగానే నేను కూడ పలికాను. ఒక ముసల్మానుడి పక్షంలో నలుగురు వ్యక్తులు మంచిని పలికినచో అల్లాహ్ తాలా అతడికి స్వర్గంను ప్రసాదించును. అందుకు నేను ఒకవేళ ముగ్గురు వ్యక్తులైనచో అని అడిగాను. అందుకు వారు ముగ్గురు వ్యక్తులైనా పర్వాలేదు అని అన్నారు. అప్పుడు నేను ఒకవేళ ఇద్దరు వ్యక్తులైనచో అని అడిగాను. అందుకు వారు ఇద్దరైన పర్వాలేదు అని అన్నారు. ఆ తరువాత నేను ఒక వ్యక్తిని గూర్చి అడిగి తెలుసుకోలేక పోయాను.

**అల్లాహ్ తాలా ఇస్లాం కొరకు తనలో చాలా గొప్ప గొప్ప విశిష్టతలను మరియు వివేకతలను అంతర్లీనం చేసుకున్న పేరును ఎంచుకున్నాడు.**

**ఇస్లాం యొక్క అర్థమేమనగా, మానవుడు వినాశ మార్గముల నుండి సురక్షితముగా ఉండునట్లు నడుచుకోవడం.**

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు అల్ హజ్జ్ అధ్యాయపు 79వ సూక్తిని విశ్లేషిస్తూ ఈ విధముగా తెలిపారు:

అల్లాహ్ తాలా ఇస్లాం కొరకు తనలో చాలా గొప్ప గొప్ప విశిష్టతలను మరియు వివేకతలను అంతర్లీనం చేసుకున్న పేరును ఎంచుకున్నాడు. కావున ఇస్లాం యొక్క అసలైన అక్షరాలు గాని లేదా వాక్యంగాని అరబి బాషలో ఎక్కడ కలిసినా కూడ అక్కడ ఆయా అర్థములో కూడ సురక్షితం అనే అర్థం తప్పకుండా వస్తుంది. మరల ఈ అక్షరాలు ఏ రూపంను దాల్చిన కూడా ఆయా రూపాలన్నింటిలో కూడ సురక్షితం అనే అర్థంనే వెలువడింప జేస్తాయి. ఉదా॥ ఇస్లాం అనే పదం ఉన్నది. దాని అర్థం విధేయత. ఈ అర్థాలలో కూడ సురక్షితం అనే భావాన్ని తప్పకుండా కల్గి ఉంటుంది. ఎందుకనగా ఒక వ్యక్తి ఒక గొప్ప వ్యక్తి పట్ల విధేయతను చూపినచో, అతని మాట విన్నచో, స్వాభావికముగా ఆ వ్యక్తి ఆ గొప్ప వ్యక్తి వలన కల్గే అన్ని రకాల ఇబ్బందులు మరియు బాధల నుండి సురక్షితముగా ఉండగలడు. పైగా విధేయత ప్రదర్శించేవారి ప్రాణాలు, ధనమునే కాపాడడం జరుగుతుంది. అలా కాకుండా ఎవరైతే ద్రోహానికి పాల్పడుతారో, అలాంటి వారు ప్రభుత్వ రక్షణలో ఉండలేరు. నిజానికి పూర్వ కాలంలో ఇలాంటి వారిని అవుట్ ఆఫ్ లా అని పిలిచేవారు. ఇలాంటి వారిని ఎవరైన హత్య చేసినా కూడ, హత్య చేసిన వారిని ప్రభుత్వం పట్టుకునేది కాదు. మరల సల్‌మున్ అనే పదం ఉన్నది. దీని అర్థం కష్టాలు మరియు ఆపదల నుండి కాపాడబడటం అని గలదు. అదే విధముగా సలమల్ జిల్‌ద అనే పదం ఉన్నది. ఇక్కడ సల్‌మున్ తో చర్మం ను కలపడం జరిగింది. దీని అర్థం చర్మం కుళ్ళిపోకుండా కాపాడడం అని వస్తుంది. కావున ఇందులో కూడ సురక్షితం అనే అర్థం దాగి ఉన్నది. అదే విధముగా సాలమహు అనే పదం ఉన్నది. దాని అర్థం వారితో ఒప్పందం కుదుర్చుకోవడం, సంధి చేసుకోవడం అని వస్తుంది. ఇందులో కూడ సురక్షితం అనే భావం అంతర్లీనమై ఉన్నది. అదే విధముగా తసల్లమ ష్షైయిఅ ఫలాన వస్తువును అతడు పట్టుకున్నాడు. దానిని ఆధీన పర్చుకున్నాడు. ఎప్పుడైన ఏదేని వస్తువును ఆధీనం చేసుకున్నచో అది కూడ సురక్షితంగా ఉండిపోతుంది. అదే విధముగా ఇస్‌తలమ జ్జర్‌ఉ అనే సామెత ఉన్నది. దీని అర్థం వ్యవసాయం మొలకెత్తింది. అనగా పంటలు పండుతున్నాయి. ఇందులో సురక్షితం అనే అర్థం దాగి ఉన్నది. ఎందుకనగా పంటలలో గింజలు వచ్చే వరకు రైతు సంతృప్తిగా ఉండలేదు.

**(తఫ్సీరే కబీర్, సంపుటి 6, పేజి 108)**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

**అహ్మదియ్య జమాఅత్ చరిత్రలో మార్చి 23వ తేదికి చాలా ప్రాధాన్యత ఉన్నది. అదేమనగా, మార్చి 23, 1889వ తేదిన హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం గారు బైఅత్ పరంపరను ప్రారంభిస్తూ అహ్మదియ్య జమాఅత్ పేరుతో ఒక జమాఅత్ స్థాపనకు పునాది వేశారు.**

---

**హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారు ఇస్లాంకు చేసిన ఈ సేవ కారణంగా కొంత మంది ప్రజలు మీరు మా బైఅత్ తీసుకోండి అని విన్నవించు కున్నారు. కాని వారికి అల్లాహ్ తాలా నుండి ఇలాంటి ఏ ఆదేశం రాలేదు కావున వారు ఆ సమయంలో బైఅత్ తీసుకోలేదు.**

---

**ఆకాశ సంకేతాలలో ఒక సంకేతం సూర్య, చంద్రుల గ్రహణంకు చెందినది కూడ గలదు. ఈ సంకేతమును గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఇది మన మహ్ది అవతరణకు చెందిన ప్రత్యేక సంకేతము. రమజాన్ మాసంలో నిర్ణయిత తేదిలలో గ్రహణం పట్టును.**

---

**సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మనకు త్యాగాలు చేయదానికి ఇచ్చిన కొద్దిపాటి అవకాశాలను మనం సద్వినియోగం చేసుకోవాలి. దీని కోసం, మన జీవితాన్ని, సంపదను మరియు సమయాన్ని త్యాగం చేయాలనే మన ప్రతిజ్ఞను నెరవేర్చాలి. మరియు బైఅత్ లో మనం హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంను అందరి కంటే ఎక్కువ అభిమానిస్తాను అని ప్రకటించాము. ఎందుకనగా వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతినిధి. కావున మనం అందుకు అనుగుణముగా నడుచుకోవాలి.**

---

**హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం గారి సత్యసంధత ప్రపంచం అంతటా వ్యాపించడం చాలా ముఖ్యం, వ్యాపించ వలసి ఉన్నది, వ్యాపిస్తుంది. ఎందుకంటే వారు (అ) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు విధేయుడిగా అవతరించి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకువచ్చిన మతాన్ని ప్రచారం చేయదానికి వచ్చారు, అది అంతిమ మతం. సర్వశక్తిమంతుడైన అల్లాహ్యే ఈ మతాన్ని ఈ ప్రపంచానికి పంపాడు, అతడే దీనిని ప్రపంచ మంతట వ్యాప్తి చేయును.**

---

**రంజాన్ రోజులలో, దుఆల ద్వారా, మన విజ్ఞానాన్ని పెంచుకోవడం ద్వారా, పవిత్ర ఖురాన్ నేర్చుకోవడం మరియు సందేశాన్ని ఆచరణాత్మకంగా వ్యాప్తి చేయడం ద్వారా, మనం ఈ పనిలో అంకితభావంతో మమేకమై ఉండాలి, తద్వారా మనం ప్రపంచంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జెండాను త్వరగా ఎగుర వేయవచ్చు మరియు ప్రపంచాన్ని ఒకే దేవుని ముందు సమర్పించవచ్చు. అల్లాహ్ అలా చేయదానికి మనకు వీలు కల్పించుగాకా!.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 21 మార్చి 2025, ( 21 అమాన్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

ఎల్లుండి మార్చి 23వ తేది. అహ్మదియ్య జమాఅత్ చరిత్రలో మార్చి 23వ తేదికి చాలా ప్రాధాన్యత ఉన్నది. అదేమనగా, మార్చి 23, 1889వ తేదిన హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం గారు బైఅత్ పరంపరను ప్రారంభిస్తూ అహ్మదియ్య జమాఅత్ పేరుతో ఒక జమాఅత్ స్థాపనకు పునాది వేశారు.

వారి (అ) అవతరణ అల్లాహ్ తాలా వాగ్దానములు మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణుల ప్రకారం జరిగింది. ఆ కాలంలో ఇస్లాం అనబడే పడవ ఊగిపోసాగింది. నిజానికి నేడు కూడ ధార్మిక పరంగా చూసిచో ముసల్మానుల పరిస్థితి చెప్పలేనంత దుర్భర స్థితిలోనే ఉన్నది. ఇక రాజకీయ పరంగా, ప్రాపంచిక పరంగా చూసినచో చాలా ధారుణంగా ఉన్నది. వాస్తవానికి అనేక ముస్లిం దేశాలు సిరిసంపదలతో తూలలాడుచున్నప్పటికి, వారి చమురు సంపద ఉన్నప్పటికి, వారి ప్రాధాన్యత, గౌరవం పూర్తిగా కనుమరుగు అయ్యింది. మొత్తానికి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారు బైఅత్ తీసుకుంటున్న సమయంలో ఉన్నటు వంటి పరిస్థితులను చూసి వారి కన్నుల వెంట రక్తపు చుక్కలు కారేవి. వారి మనస్సు ఎంతో బాధపడుతుండేది. అన్యమతస్థుల నుండి ఇస్లాంపై భయంకరమైన దాడులు కొనసాగుచుండెను. ప్రత్యేకించి క్రైస్తవ సమాజం వైపు నుండి. కాని వారికి సమాధానం ఇచ్చేవారే లేకుండెను. ముసల్మాను ఉలమాలు కూడ ఆ కాలంలో భయంతో నక్కినక్కి ఉండేవారు. పరిస్థితి ఎంత దయనీయముగా ఉండేదనగా, లక్షలాది మంది ముసల్మానులు ఇస్లాంను వీడి క్రైస్తవ ధర్మములో చేరిపోసాగారు. ఆ కాలంలో ముసల్మానుల పరిస్థితి ఈ విధముగా ఉన్నప్పుడు, ఇస్లాంపై దాడులు జరుగుతున్నప్పుడు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం గారు అల్లాహ్ తాలా ఆదేశానుసారంగా నిలబడి ఇస్లాంను దాడుల నుండి కాపాడుటకు అల్లాహ్ యొక్క యోధుడుగా తమ కర్తవ్యమును నిర్వర్తించారు.

ఆ కాలంలో భారత దేశంలో ఉన్నటు వంటి అన్ని మతాలవారు అనగా ఆర్య సమాజీకులు, బ్రహ్మ సమాజీకులు, క్రైస్తవ మతస్థులు, ఇతర మతస్థులు, నాస్తికులు ఆ కాలంలో ఇస్లాం మరియు ఇస్లాం స్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై రచనలు, ఉపన్యాసాల ద్వారా భయంకరమైన దాడులు చేస్తున్నవారికి సమాధానం ఇవ్వడం కోసం హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ అలైహిస్సలాం గారు బైఅత్ తీసుకో వడానికి ముందే యుద్ధ ప్రాతిపథికన, బరాహీనే అహ్మదియ్య పేరుతో పుస్తకమును రచించారు. ఈ పుస్తకము ఎంతో ప్రాముఖ్యతను, ప్రాచుర్యమును సంతరించుకున్నది. ప్రారంభంలో వారు మొత్తం నాలుగు భాగాలను రచించారు. ఆ పుస్తకములో వారు శత్రవులకు, ఇస్లాం వ్యతిరేకులకు చెంప పెట్టు లాంటి సమాధానాలు ఇచ్చారు. వారు ఈ పుస్తకపు మొదటి భాగంను 1880లో, తరువాత భాగంను 1882లో, ఆ తరువా భాగంను 1884లో రచించారు. వారు ఈ పుస్తకములో ఖుర్ఆన్ కరీం ఒక దైవగ్రంథమని, అసాధారణమైన గ్రంథమని, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు సత్యవంతులని, నిజాయితి పరులని, అంతిమ ప్రవక్త అని తిరస్కరించలేని ఆధారాలతో నిరూపించారు. అంతేగాకా వారు చాలెంజ్‌ను విసురుతూ ఒకవేళ ఎవరైన తాము పేర్కొన్న ఆధారాలను ఖండించ గల్గినచో, అది కూడ మూడవ వంతు లేదా నాలుగ వంతు లేదా కనీసం ఐదవ వంతు ఆధారాలనైన ఖండిస్తూ, వారు ఇచ్చిన ఆధారాలకు ప్రత్యర్థులు కూడ ఆధారాలు పేర్కొన్నచో అలాంటి వారికి 10వేల రూపాయల నగదు బహుమతి ఇస్తానని కూడ వారు ఆ పుస్తకములో పేర్కొన్నారు. **(బరాహీనే అహ్మదియ్య, రూహానీ ఖజాయిన్ సంపుటి 1, పేజి 24-28)** ఆ కాలం దృష్ట్యా ఈ నగదు చాలా పెద్ద మొత్తంగా చెప్పవచ్చును.

మొత్తానికి వారు (అ) ఎప్పుడైతే ఈ ప్రకటన చేశారో, ఈ విధముగా పుస్తకాలను ప్రచురించారో, అప్పుడు మరల ముసల్మానులకు కొంత ధైర్యం వచ్చింది. అనగా ఇస్లాం ఒక పటిష్టమైన ధర్మం, అంతిమ ధర్మం, మనం చింతించవలసిన పని లేదు, భయపడవసిన పని లేదు అనిపించింది. ఆ సమయంలో ప్రజలు మరియు ఆ కాలపు ఉలమాలు కూడ వారిని ఎంతగానో ప్రశంసించారు.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారు ఇస్లాంకు చేసిన ఈ సేవ కారణంగా కొంత మంది ప్రజలు మీరు మా బైఅత్ తీసుకోండి అని విన్నవించు కున్నారు. కాని వారికి అల్లాహ్ తాలా నుండి ఇలాంటి ఏ ఆదేశం రాలేదు కావున వారు ఆ సమయంలో బైఅత్ తీసుకోలేదు. అల్లాహ్ తాలా ఆదేశించిన తరువాత వారు బైఅత్ తీసుకున్నారు. అలా స్వచ్ఛ స్వభావీకుల ఒక సమాజం ప్రారంభమైనది. ఆ తరువాత " నీవే వాగ్దాత మసీహ్ మరియు వాగ్దాత మహ్ది " గా ప్రకటన చేయుము అని అల్లాహ్ తాలా వారితో అన్నాడు. మొత్తానికి వారు బైఅత్ తీసుకోవడానికి ముందు ఒక ప్రకటనను డిసంబర్ 1888లో తబ్లీఘ్ పేరుతో ప్రచురించారు. ఆ ప్రకటనలో వారు ఇలా పేర్కొన్నారు. " నేను ఈ సందర్భమున మరొక సందేశాన్ని ప్రజలకు సాధారణముగా, నా ముస్లిం సోదరులకు ప్రత్యేకముగా అందజేయాలనుకుంటున్నాను. అదేమనగా, సత్యాన్వేషకులు, స్వచ్ఛమైన విశ్వాసులు, నిజమైన విశ్వాస పవిత్రను కల్గినవారు, దేవుని ఆంతర్యములను తెలుసుకోవాలనుకునే

అభిమానులు, మలినమైన, మూర్ఖమైన, మోసభరితమైన జీవితాన్ని వీడుటకు నా బైఅత్ చేయాలని నాకు ఆజ్ఞాపించడం జరిగింది. కావున తమ ఆత్మలో ఏ కొద్ది మాత్రమైన శక్తి మిగిలియున్న వారందరు తప్పకుండా నా వైపు రండి. నేను వారి బాధలను దూరం చేస్తాను, వారి బరువులను తేలిక పర్చుటకు ప్రయత్నిస్తాను. అల్లాహ్ తాలా నా దుఆలు మరియు నా భక్తిశ్రద్ధల ద్వారా వారికి శుభములను కల్గించును. అందుకు నిబంధన ఏమిటనగా, వారు మనస్ఫూర్తిగా దేవుని ఆదేశాను సారంగా జీవించుటకు సిద్ధముగా ఉండాలి. ఈ దైవాదేశమును నేడు నేను మీకు అందించాను. ఈ అంశంను గూర్చిన అరబి దైవవాణి ఇలా గలదు.

**ఇజా అజమ్‌త ఫతవక్కల్ అలల్లాహి వస్‌న ఇల్ ఫుల్‌క బిఅయునిన వ వహ్‌యినా – అల్లజీన యుబాయి ఊనక ఇన్నమా యుబాయి ఊనల్లాహ – యదుల్లాహి ఫౌఖ అయిదీహిం.** (సబ్జ్ ఇష్తిహార్, రూహాని ఖజాయిన్ సంపుటి 2, పేజి 470)

అనగా నీవు ఈ ధార్మిక సేవకు సంకల్పించుకున్నప్పుడు అల్లాహ్ తాలాపై నమ్మకంను పెంచుకొనుము. ఈ పడవను మా కన్నుల ముందు మరియు మా దైవవాణికి అనుగుణముగా సిద్ధము చేయుము. నీ బైఅత్ చేసినవారు నిజానికి వారు నీతో కాదు అల్లాహ్ తో బైఅత్ చేసినవారగుదురు. వారి చేతిపై అల్లాహ్ తాలా హస్తం ఉండును.

ఆ తరువాత అల్లాహ్ తాలా సంకేతాలను కూడ చూపించాడు. భూమికి చెందినవి, ఆకాశానికి చెందినవి. ఆకాశ సంకేతాలలో ఒక సంకేతం సూర్య, చంద్రుల గ్రహణంకు చెందినది కూడ గలదు. ఈ సంకేతమును గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఇది మన మహ్దీ అవతరణకు చెందిన ప్రత్యేక సంకేతము. రమజాన్ మాసంలో నిర్ణయిత తేదిలలో గ్రహణం పట్టును.

**(సునన్ దారే ఖుత్ని, కితాబుల్ ఈదైన్ బాబ్ సిఫతు స్వలాతు వల్ ఖసూఫు వల్ కసూఫు హదీస్ 1795, ప్రచురణ మొససతు రిసాలతు బీరూట్)**

ఈ సంకేతం ఆసియా దేశాలలో 1894లో, పశ్చిమ దేశాలలో 1895లో బహిర్గతమైనది. అనేక మంది సహృదయులు ఈ సంకేతాన్ని చూసి వారిని స్వీకరించారు.

ఇక్కడ తెలియజేయు విషయమేమనగా, ఈ రమజాన్ మాసంలో కూడ సూర్య, చంద్రలకు గ్రహణాలు పట్టాయి. చంద్ర గ్రహణం పట్టింది. సూర్య గ్రహణం పట్టవలసి ఉన్నది. నిర్ణయిత తేదిలలోనే పడుతుంది. భవిష్యత్తులో కూడ ఇలా పడుతూనే ఉంటుంది. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలంలో పట్టిన సూర్య, చంద్ర గ్రహణాలు మసీహ్ మౌవూద్ వాగ్దానం తరువాత పట్టాయి కావున వాటికి ప్రాధాన్యత ఉంటుంది. వారు (అ) అల్లాహ్ తాలాతో ఒక స్పష్టమైన సంకేతాన్ని కోరినారు. అల్లాహ్ తాలా ఆ సంకేతాన్ని చూపించాడు.

కొందరు అహ్మదీయులు ఈ రోజులలో పడుతున్న సూర్య, చంద్ర గ్రహణాలను కూడ సంకేతాలుగా ప్రచారం చేస్తున్నారు. ఈ విషయం అల్లాహ్ తాలాకే బాగా తెలుసు.

ఒకవేళ వీటిని సంకేతాలుగా భావించిన కూడ, నేడు కనిపిస్తున్న ఈ సంకేతాలు మొదటి సంకేతాల పరంపరగానే చెప్పుకోవచ్చును. ఈ వాగ్దానం 135, 136 సంవత్సరాల ముందు చేయబడింది. కాని ఇక్కడ స్పష్టముగా తెలియజేయు విషయమేమనగా, హుజూర్ (అ) కాలంలో పట్టిన గ్రహణాలు తూర్పు, పడమర దేశాలలో కనిపించాయి. కాని ఈ సంవత్సరం పట్టిన గ్రహణాలు కేవలం పశ్చిమ దేశాలలోనే కనిపిస్తున్నాయి. అందువలనే మనం ఈ సంవత్సరం పట్టిన గ్రహణాలను ఆ నాటి గ్రహణాలకు సమానమైన ప్రాధాన్యతను ఇవ్వలేము. ఈ గ్రహణాలు కూడ కొంత మేరకే పట్టుతున్నాయి. అనగా సూర్య గ్రహణం కేవలం 25 నుండి 30 శాతం వరకు మాత్రమే గ్రహణం పట్టుతుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలంలో 75 నుండి 100 శాతం వరకు గ్రహణం పట్టాయి. గ్రహణం మొదలైనప్పుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు చూపించి నప్పుడు వారు (అ) ఇలా తెలిపారు. మనము ఈ గ్రహణాన్ని చూస్తున్నాము. కాని వ్యతిరేకులు ఈ గ్రహణాన్ని చూసినచో వారిపై ఎలాంటి ప్రభావం పడదు. కాని నెమ్మది నెమ్మదిగా ఆ గ్రహణ శాతం పెరుగుతూ పోయింది. సంపూర్ణ సూర్య గ్రహణం పట్టింది. ఆనాటి వాస్తవాన్ని ఇక్కడ ప్రస్తావించాను.

మరల వారు (అ) 12 జనవరి 1889న సంపూర్ణ సందేశం (తక్మీలే తబ్లీఘ్) పేరుతో మరొక ప్రకటన చేశారు. అందులో 10 బైఅత్ నిబంధనలను పేర్కొన్నారు. అహ్మదియ్య జమాఅత్‌లో 10 బైఅత్ నిబంధనలు ఉన్నాయనే విషయం మనందరికి తెలుసు. అహ్మదీయుడిగా గుర్తింప బడుటకు వాటిని ఆచరించవలెను. వాటిని తప్పకుండా మనస్ఫూర్తిగా స్వీకరించవలెను. అందులో వారు (అ) ఈ మార్గదర్శకం చేశారు. బైఅత్ చేయువారితో ఇలా అన్నారు. జీవితం మొత్తం అన్యారాధనల నుండి దూరంగా ఉంటానని, అబద్ధం మరియు వ్యభిచారం, చెడు చూపు మరియు కల్పితాలు, అసత్యాలు, దౌర్జన్యం, మోసం, అల్లరులు, తిరుగుబాటు వంటి వాటి నుండి దూరంగా ఉంటానని బైఅత్ చేయు వ్యక్తి వాగ్దానం చేయవలెను. కోపతాపాల సమయంలో నోరుజారను, ఎలాంటి పరిస్థితలు ఎదురైనప్పటికి. మరల ఇలా తెలిపారు. నమాజ్‌ల వైపు పూర్తి శ్రద్ధను ఏర్పర్చుకుంటాను. అల్లాహ్ మరియు అతని ప్రవక్త ఆదేశానుసారం, సాధ్యమైనంత వరకు ఏకాగ్రతతో నమాజ్‌లు చదవడానికి ప్రయత్నించెదను. తహజ్జద్ నమాజ్ సల్పుటకు ప్రయత్నించెదను. పాపముల నుండి క్షమాపణలు కోరుకుంటాను. ప్రాయశ్చిత్తం చేసుకుంటాను. మానవ జాతికి అనవసరమైన బాధ కల్గునట్లుగా ఎలాంటి కోపతాపాలు ప్రదర్శించను. నా నోటితో, నా చేతితో. ఎల్లప్పుడు నేను అల్లాహ్ తాలా పట్ల విధేయతను ప్రదర్శించెదను. అల్లాహ్ తాలా ప్రీతినే నా ప్రీతిగా భావిస్తాను. అదే విధముగా ఖుర్‌ఆన్ కరీం అధికారంను తనపై కొనసాగించుకుంటాను. అనగా ఖుర్‌ఆన్ కరీం యొక్క అన్ని ఆదేశాలను ఆచరించుటకు ప్రయత్నించెదను. వాటిని వెదుక్కొని మరీ ఆచరించుటకు ప్రయత్నిస్తాను. అల్లాహ్ తాలా నిషేదించిన పనులన్నింటి నుండి దూరంగా ఉంటాను. అల్లాహ్ మరియు అతని ప్రవక్త తెల్పిన విషయాలను ఆచరించుటనే కార్యాచరణగా భావిస్తాను. మరల వినయం, వినమ్రత, విధేయత, నిండుమనస్సుతో ఆచరించుటకు ప్రయత్నించెదను. గర్వం మరియు అహంకారం నుండి దూరంగా ఉంటాను. ధార్మిక గౌరవానికి, ధార్మిక సానుభూతికి నా సిరి సంపదలు, ప్రాణం కంటే ఎక్కువగా ప్రాధాన్యతను ఇచ్చెదను. నా శక్తి సామర్థ్యముల మేరకు మానవ జాతికి ఎల్లప్పుడు ప్రయోజనాన్ని కల్గించుగకు ప్రయత్నించెదను అని వాగ్దానం చేయవలెను. మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన బైఅత్‌ను చివరి క్షణాల వరకు నిలబెట్టుటకు ప్రయత్నించెదను. హుజూర్ (అ) గారి ప్రతి ధర్మబద్ధమైన మాటను ఆచరించుటకు ప్రయత్నించెదను. అనగా ధర్మశాస్త్రం మేరకు వారు (అ) ఎలాంటి ఆదేశంను ఆదేశించిన. ధర్మశాస్త్రంకు భిన్నముగా వారు (అ) ఆదేశించలేరు. ఆయా ఆదేశాలను ఎల్లప్పుడు పాటించెదను. ఎందుకనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మంను వ్యాపింపజేయుటకే వారు అవతరించారు. అదే విధముగా ప్రాపంచిక అనుబంధం కంటే ఎక్కువ అనుబంధమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో ఏర్పర్చుకుంటాను. **(ఇజాలే అవ్‌హామ్, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పేజి 563–564)**

ఆ బైఅత్ నిబంధనల సారంశం ఇది. వాటిని నేను ఇక్కడ ప్రస్తావించాను. ఈ నిబంధనల పై చాలా మంది స్వచ్ఛవంతులు బైఅత్ చేశారు. నేటికి కూడ మనం ఈ నిబంధనల మేరకే బైఅత్ తీసుకుంటున్నాము. నేను తెల్పిన విషయాలను గూర్చి మనం ఆయా విషయాలకు అనుగుణముగా నడుచుకుంటున్నామా? లేదా? అని ఆలోచించుకోవాలి.

ఇది కేవలం గుర్తుచేయడం మాత్రమే. ఈ కారణం చేతనే అల్లాహు తాలా అనుగ్రహం వలన అహ్మదియ్య జమాఅత్‌లో చాలా మంది స్వచ్ఛవంతులు ఉన్నారు. వారు ఈ నిబంధనలను పాటిస్తున్నారు. అంతేగాకా తమ ప్రాణాలను, సంపదను, సమయాన్ని, గౌరవాన్ని త్యాగం చేయడానికి ఎల్లప్పుడు సిద్ధముగా ఉంటున్నారు. ధార్మిక ప్రాధాన్యతను నెలకొల్పుటకు సిద్ధముగా ఉన్నామని, ఇస్లాం యొక్క సందేశాన్ని ప్రపంచ మంతట వ్యాపింప జేయుటకు సాధ్యమైనంత మేరకు ప్రయత్నించుటకు సిద్ధముగా ఉన్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనతో ఈ విధముగానే మనం ఇస్లాం సందేశాన్ని చేరవేయుటకు ప్రయత్నించాలని మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల ప్రేమను శిఖర స్థాయికి చేర్చుటకు ప్రయత్నించాలని తెలిపారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనస్సులో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల ప్రేమ వర్ణన ఒక ఉపదేశంలో ఇలా గలదు. వారు (అ) ఇలా తెలిపారు. " నేను ఎల్లప్పుడు ఆశ్చర్యకర దృష్టితో చూస్తుంటాను. ముహమ్మద్ పేరుగల ఈ అరబీ ప్రవక్త" సల్లల్లాహు అలైహి వసల్లం " ( వారిపై వేలాది వేలాది దరూద్ మరియు సలాంలు) ఎంతో గొప్ప స్థాయి గల ప్రవక్త. వారి ఉన్నత స్థాయి యొక్క శిఖర స్థాయిని అంచన వేయలేము. వారి దైవశక్తి ప్రభావంను అంచనా వేయడం మానవునికి అసాధ్యం. గుర్తించవలసిన విధముగా వారి స్థాయిని గుర్తించలేక పోవడం విచారకరం. ప్రపంచంలో కనుమరుగైన దైవ ఏకత్వంను ఆ వీరుడే మరల ఈ ప్రపంచానికి తీసుకవచ్చాడు. వారు అల్లాహ్‌ను ఎవరు ప్రేమించనంతగా ప్రేమించారు. మానవజాతి పట్ల అమితమైన సానుభూతిని చూపించారు. అందుకే అల్లాహ్ తాలా నిజానికి వారి మనో ఆంతర్యమును గూర్చి తెలుసుకున్నందున వారికి ప్రవక్తలందరిపై, పూర్వపు, చివరి వారందరిపై ప్రాధాన్యతను కల్పించాడు. వారి ఆకాంక్షలన్నియు వారి జీవితంలోనే నెరవేర్చబడ్డాయి. ప్రతి ఒక్క అనుగ్రహానికి వారే చెలిమ వంటివారు. వారి ప్రాధాన్యతను స్వీకరించకుండా మరేదేని ప్రాధన్యతను గూర్చి వాగ్దానం చేయు ప్రతి వ్యక్తి మానవుడే కాదు. వాస్తవానికి అలాంటి వాడు షైతాన్ వారసుడు. ఎందుకనగా ప్రతి అనుగ్రహపు తాళం చెవి కేవలం వారికే అనుగ్రహించడం జరిగింది. "

**(హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పేజి 118–119)**

ఇలా హుజూర్ (అ) అనేక చోట్ల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వైభవంను గూర్చి ప్రస్తావించుతూ వచ్చారు.

ఈ క్రమంలోనే వారు (అ) ఒక చోట ఇలా తెలిపారు. "తన ఉనికిలో, తన లక్షణాలలో, చర్యలలో మరియు తన ఆధ్యాత్మిక మరియు పవిత్ర సామర్థ్యాల ద్వారా, విజ్ఞానంలో, చర్యలో, నిజాయితీలో మరియు దృఢత్వంలో పరిపూర్ణతకు ఉదాహరణగా నిలిచిన వ్యక్తి పరిపూర్ణుడు అని పిలువబడ్డాడు. ... సంపూర్ణ మనిషిగా మరియు అత్యంత సంపూర్ణ ప్రవక్తగా ఉండి, పూర్తి శుభములతో వచ్చి, ఆధ్యాత్మిక పునరుజ్జీవనం మరియు పునరుత్థానం ద్వారా ప్రపంచంలో మొదటి ప్రళయంను

వ్యక్తపరిచి, చనిపోయిన ప్రపంచాన్ని పునరుద్ధరించిన వ్యక్తి, ఆ శుభప్రదమైన ప్రవక్త, ప్రవక్తల నాయకుడు, నీతిమంతుల నాయకుడు, ప్రవక్తల గర్వం, గౌరవనీయులైన ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారు. ఓ మా ప్రభూ, మా ప్రియమైన ప్రవక్తపై ప్రపంచం ప్రారంభం నుండి నీవు ఎవరిపైనా పంపని దరూద్ మరియు సలాంలను పంపుము.''

**(అత్మామే ఉజ్జత్, రూహాని ఖజాయిన్ సంపుటి 8, పేజి 308)**

అందుకే, దైవ ప్రవక్త (స) పట్ల అంతటి ప్రేమ ఉండటం వల్లనే, అల్లాహ్ ఇస్లాంను పునరుద్ధరించే పనిని అతనికి అప్పగించాడు. ఇప్పుడు, ఈ పనిని నెరవేర్చే ఏకైక వ్యక్తి ఆయనే మరియు ఆయన ప్రేమ మరియు భక్తి కారణంగా, వారికి వాగ్దానం చేయబడిన మసీహ్ మరియు మహదీ స్థాయిని ఇస్తానని అల్లాహ్ తాలా తెలిపాడు. మరియు దానిని ప్రకటించమని ఆదేశించాడు. చివరి రోజుల్లో ఇస్లాంను పునరుద్ధరించే తన వాగ్దానాన్ని నెరవేరుస్తానని మరియు ఈ విధిని నీకు అప్పగిస్తానని సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆయనతో చెప్పాడు. వీటిని పూర్తి చేయడం కోసం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించారు. మరియు వాటిని నెరవేర్చడంలో వారు (అ) నిజమైన న్యాయం చేశారు. వారు (అ) జమాఅత్‌కు ఇలా సలహా ఇచ్చారు. మీరు బైఅత్ చేసినచో మీరు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, మసీహ్ మౌవూద్ (అ)తో పాటు సహచరులను పోలిన వ్యక్తులు ఉంటారని అల్లాహ్ చెప్పాడు. కావున అల్లాహ్ ఇలా చెప్పినప్పుడు, నా బైఅత్‌లోకి వచ్చిన వారు, దైవ ప్రవక్త (స) గౌరవాన్ని నిలబెట్టుతాము, ఇస్లాం గౌరవాన్ని నిలబెట్టుతాము మరియు ఇస్లాం ప్రచారాన్ని ప్రపంచ నలుమూలలకు వ్యాప్తి చేస్తామని వాగ్దానం చేసిన వారు సహచరులుగా మారుటకు ప్రయత్నించాలి. దీని గురించి వివరిస్తూ, వారు (అ) ఒక సందర్భంలో ఇలా పేర్కొన్నారు: "మన పరిపూర్ణ మార్గదర్శి సహచరులు తమ దేవుడు మరియు తమ ప్రవక్త కొరకు చేసిన త్యాగాలను ప్రతిబింబించండి. వారు బహిష్కరించబడ్డారు, హింసించబడ్డారు, అన్ని రకాల దురదృష్టాలను భరించవలసి వచ్చింది మరియు వారు తమ ప్రాణాలను అర్పించారు. అయినా కూడ వారు నిజాయితీ మరియు భక్తితో ముందుకు సాగుతూనే ఉన్నారు. కాబట్టి వారిని నిజంగా ఇంతటి అంకితభావం కల్గిన వారిలా ఏమి చేసింది? వారి హృదయాలలోకి చొచ్చుకుపోయిన ఆ నిజమైన దైవిక ప్రేమ యొక్క ఉత్సాహం యొక్క కిరణం. అందువల్ల, వారిని ఏ ప్రవక్తతో పోల్చినా, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం బోధన పట్ల గౌరవం, ఆత్మలను శుద్ధి చేయడం, తన అనుచరుల హృదయాలను ప్రపంచ ఆలోచనల నుండి దూరం చేయడం, సత్యం కోసం ధైర్యంగా రక్తాన్ని త్యాగం చేయడం వంటి వాటితో ఎవరు సరితూగలేరు.''

వారు అలాంటి భక్తిని ప్రదర్శించారు, అందుకు ఉదాహరణ మరెక్కడ కనిపించలేదు. మరల వారు (అ) ఇలా తెలిపారు: ఇది ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వ సల్లం సహచరుల స్థాయి. అంతేకాకుండా, వారి మధ్య ఉన్న పరస్పర ప్రేమ మరియు ఆప్యాయతలను అల్లాహ్ రెండు వాక్యాలలో వివరించాడు: ఖుర్ఆన్ కరీంలో ఇలా గలదు. **వ అల్లఫ బయిన ఖులూబిహిం లౌ అన్‌ఫఖ్‌త మా ఫిల్ అర్జి జమీఅన్ మ్మా అల్లఫ్‌త బయిన ఖులూబిహిం వలాకిన్నల్లాహ అల్లఫ బయినహుం (అన్‌ఫాల్: 64)**

" అనగా వారి హృదయాల మధ్య ఉన్నటు వంటి అనురాగం కోసం బంగారు కొండలను ఖర్చు చేసిన వారి హృదయాల మధ్య అనురాగాన్ని పుట్టించలేరు. అల్లాహ్ తాలా వారిలో పుట్టించిన ప్రేమానురాగాలను నీవు అమితమైన ధనంను ఖర్చుచేసినా కూడ పుట్టించలేవు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారి మధ్య ఏర్పరచిన ప్రేమ మరియు అనురాగం ఇది. అందుకే వారిలో స్వచ్ఛత ఉన్నది. విధేయత ఉన్నది. మరియు వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వ సల్లం మరియు ఇస్లాం కొరకు వారు తమ ప్రాణాలను త్యాగం చేయడానికి సిద్ధంగా ఉండేవారు. వారు (అ) మరల ఇలా తెలిపారు.

"ఇప్పుడు మరొక సమాజం మసీహ్ మౌవూద్‌కు చెందినది గలదు. వారు తమలో సహచరుల లక్షణాలను ఏర్పర్చుకుంటున్నారు. "

వారు (అ) మన ముందు ఉంచిన నమూనా ఇది, ఈ ఉదాహరణను అనుసరిస్తూ, మసీహ్ మౌవూద్ బైఅత్ చేసినచో, మసీహ్ మౌవూద్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం లక్ష్యాన్ని నెరవేర్చడానికి రావల్సి ఉన్నందున అందుకే వారు (అ) ఇలా తెలిపారు. ఈ జమాఅత్ సహచరుల రంగును స్వీకరించాలి. "సహచరుల జమాఅత్ ఎంతో పవిత్రమైనది. పవిత్ర ఖురాన్ వారి ప్రశంసలతో నిండి ఉంది." వారు (అ) ఇలా తెలిపారు. "మీరు వారిలాగే ఉన్నారా?" మనలను వారు అని అడుగుతున్నారు. మనం వారిలాగే ఉన్నామా?. ఇలా అన్నారు. "హజ్రత్ మసీహ్‌తో పాటు వచ్చే ప్రజలు సహచరుల వలే భుజం భుజం కలిపి నిలబడతారని దేవుడు చెబుతున్నాడు. సహచరులు సత్య మార్గంలో తమ సంపదను మరియు మాతృభూమిని త్యాగం చేసినారు. వారు అన్నింటినీ విడిచిపెట్టారు." ఇలా తెలిపారు. "చాలా మంది హజ్రత్ అబూ బకర్ (రజి) సంఘటనను విని ఉంటారు. ఒక సందర్భంలో, ప్రజలు తమ సంపదను దేవుని మార్గంలో త్యాగం చేయమని ఆదేశించబడినప్పుడు, అతను తన వద్ద ఉన్న అన్ని ఆస్తులను ఇంటి నుండి తీసుకువచ్చాడు. ఇంట్లో ఏమి మిగిలి ఉంది అని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం అడిగినప్పుడు, 'నేను దేవుడిని మరియు ఆయన ప్రవక్తను ఇంట్లోనే వదిలి వచ్చాను అని వారు సమాధానం ఇచ్చారు. వారు చూపించిన భక్తి అది. అందుకు చెందిన ఒక ఉదాహరణ హ జ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు తాలా అన్‌హు జీవితంలో మనకు కనిపిస్తుంది.

వారు (అ) ఇలా తెలిపారు..... " వారు అల్లాహ్ మార్గంలో అమర వీరులైనారని గుర్తుంచుకొనుము. వారిని గూర్చి ఇలా వ్రాయబడింది. " వారు శారీరకంగా అమరవీరులైనా, కాకపోయినా, వారి రక్తం చిందించబడినా, లేకపోయినా, వారి త్యాగాలు మాత్రమే వారిని అమరవీరుల స్థాయికి చేర్చినాయి. ఇలాగే వ్రాసి ఉన్నది. "ఖడ్గాల క్రిందనే స్వర్గం ఉన్నది. " వారు ఎల్లప్పుడూ తమ ప్రాణాలను అర్పించడానికి సిద్ధంగా ఉండేవారు. " కానీ మనకు అలాంటి కష్టతరమైన పరిస్థితులు ఎదురుకావు ఎందుకంటే మనకు **యజ ఉల్ హర్బు** అని నిర్ణయించ బడింది: "అంటే, మహదీ యుగంలో యుద్ధం ఉండదు."

**(మాల్ఫుజాత్, వాల్యూమ్. 1, పేజీలు 42-43)**

యుద్ధాలు జరుగవు.

కాబట్టి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మనకు త్యాగాలు చేయడానికి ఇచ్చిన కొద్దిపాటి అవకాశాలను మనం సద్వినియోగం చేసుకోవాలి. దీని కోసం, మన జీవితాన్ని, సంపదను మరియు సమయాన్ని త్యాగం చేయాలనే మన ప్రతిజ్ఞను నెరవేర్చాలి. మరియు బైఅత్ లో మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అందరి కంటే ఎక్కువ అభిమానిస్తాను అని ప్రకటించాము. ఎందుకనగా వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతినిధి. కావున మనం అందుకు అనుగుణముగా నడుచుకోవాలి.

మరల వారు (అ) జమాఅత్‌కు చాలా సలహాలు ఇచ్చారు. ఇలా తెలిపారు. ఒకవేళ నా బైఅత్ చేసినట్లయితే , బైఅత్ హక్కును చెల్లించడం కోసం నాకు ఇలా ఉండడమే కావలెను. ఒకవేళ బైఅత్ హక్కును చెల్లించాలనుకున్నచో నాకు ఇలా ఉండడమే కావలెను. ఏమి కోరుతున్నారు?. ఇలా తెలిపారు. మనం పవిత్ర ఖురాన్‌ను చదవాలి. కానీ కథల పుస్తకంగా చదవకూడదని చెప్పారు.

**(మాల్ఫుజాత్, 1984, వాల్యూమ్. 3, పేజీ. 155)**

మనం మన బైఅత్‌కు న్యాయం చేయాలనుకుంటే, మొదటి షరతు పవిత్ర ఖురాన్‌ను చదవాలి, కానీ కథల పుస్తకంగా లేదా కేవలం కల్పిత కథలుగా కాదు దానిని అవగాహనతో చదవాలి. మునుపటి ఉపన్యాసంలో, నేను పవిత్ర ఖురాన్ పారాయణం వైపు దృష్టిని కల్పించాను మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వ సల్లం బోధించిన ప్రవచనాలను మరియు మార్గదర్శకత్వాన్ని తెలియజేశాను. దీని గురించి వివరిస్తూ మరియు ప్రజల పరిస్థితిని హైలైట్ చేస్తూ, హుజూర్ (అ) ఇలా అన్నారు: "ప్రజలు పవిత్ర ఖురాన్‌ను ఎలా శ్రావ్యంగా మరియు అందంగా పఠిస్తారో మీరు ఇప్పుడు మీ స్వంత కళ్ళతో చూడవచ్చు, కానీ ఖురాన్ వారి గొంతు కంటే లోతుగా వెళ్లదు." వారి పారాయణం అసాధారణంగా ఉండవచ్చు, కానీ వారు సందేశాన్ని అర్థం చేసుకోలేరు. దానిని బాగా పఠించినప్పటికీ, వారు దాని అర్థాలను అర్థం చేసుకోలేరు. వారు ఎంతో మధురమైన స్వరాలను కల్గియుంటారు. మరల ఇలా తెలిపారు. "కాబట్టి, 'జ్ఞాపిక' అని మరో నామముతో పిలువబడే పవిత్ర ఖురాన్, ఈ ప్రారంభ కాలంలోనే మానవులలో దాగి ఉన్న మరియు మరచిపోయిన సత్యాలను మరియు సహజ లక్షణాలను గుర్తు చేయడానికి వచ్చింది రాబోయే అన్ని కాలాలకు - మరియు గతంలో మరియు ప్రస్తుతం - ఖురాన్ సత్యాలను వెలికితీసేందుకు అవతరించింది. అల్లాహ్ చేసిన దృఢమైన వాగ్దానం వెలుగులో: నేటి కాలంలో కూడ ఆకాశం నుండి ఒక ముఅల్లిమ్ అవతరించాడు. అనగా **ఇన్నా లహు లహాఫిజూన్** అనే ముఅల్లిమ్ అవతరించాడు. ఈ విషయం స్వయముగా అల్లాహ్ తాలా కూడ ఖుర్ఆన్ కరీంలో **ఇన్నా లహు లహాఫిజూన్** అని తెల్పినాడు. మరియు అతడు **ఆఖరీన మిన్‌హుం లమ్మా యల్‌హఖూ బిహిం** కు అనుగుణంగా మరియు వాగ్దాతగా అవతరించాడు. అతడే మీ మధ్యలో ఉండి మాట్లాడుతున్నాడు.

మరల వారు (అ) ఇలా తెలిపారు. నేను మరల దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి వైపు వస్తున్నాను. నేటి కాలంను గూర్చియే హుజూర్ (స) ఇలా భవిష్యవాణి చేశారు. అనగా ప్రజలు ఖుర్ఆన్‌ను పారాయణం చేస్తారు. కాని అది వారి గొంతు దాటి వెళ్ళదు. ఇప్పుడు మన ప్రత్యర్థులు, ఇలా తెలిపారు. మన ప్రత్యర్థులు కాదు, కాదు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వాగ్దానాలను లెక్క చేయనివారు కేవలం మన ప్రత్యర్థులు మాత్రమే కాదు, అల్లాహ్ వాగ్దానాలను పూర్తిగా లెక్కచేయని వారు, అల్లాహ్ తాలా వాగ్దానాలు పూర్తిగా తిరస్కరించేవారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలను విస్మరించేవారు, మాకు ఖుర్ఆన్ పారాయణం వచ్చునని వాగ్దానం చేస్తుంటారు. కాని ఆచరించరు. మరల ఇలా తెలిపారు. దురదృష్టకరం ఏమిటనగా, "ఎవరైనా వారికి నిజాయితీగా మరియు కరుణతో సలహా ఇవ్వడానికి ప్రయత్నించినప్పుడు, వారు అర్థం చేసుకోవడానికి ఎటువంటి ప్రయత్నం చేయకపోవడం నిజంగా విచారకరం." ఒకవేళ ఎవరైన వారికి మార్గనిర్దేశం చేయడానికి, వారికి దయ చూపడానికి మరియు వారి పట్ల శ్రద్ధ వహించడానికి వారికి సలహా ఇవ్వడానికి ప్రయత్నిస్తే, వారు శ్రద్ధ చూపరు.

వారు (అ) ఇలా తెలిపారు. “వారు అర్థం చేసుకోవడానికి ప్రయత్నించకపోతే, ప్రయత్నించక పోని. కాని కనీసం అతని మాటలైన వినుటకు సిద్ధముగా ఉన్నచో, అనవసరంగా వ్యతిరేకించకుండా ఉన్నచో బాగుండును కదా!. మరల ఇలా తెలిపారు. కాని ఎందుకు వింటారు?. వారి సమస్య ఏమిటంటే వారు వినలేని పరిస్థితిలో ఉన్నారు. ఎందుకంటే వినడానికి, శ్రద్ధగల చెవులు మరియు వినే సామర్థ్యం అవసరం. వినగల చెవులు కూడ వారికి ఉండాలి కదా!. అప్పుడే వారు నిజంగా వినగలరు. సహనం మరియు సానుకూలతతో వ్యవహరించాలి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సహనం మరియు సానుకూలతతో వ్యవహరించాలని కోరుకుంటున్నాడు. కాని ఈ ప్రజలు వాటి నుండి ప్రయోజం పొందాలనుకోవడం లేదు. వారు కేవలం వ్యతిరేకించడానికే సిద్ధముగా ఉన్నారు. మరల ఇలా తెలిపారు. “అల్లాహ్ తన కృపను భూమి వైపు మళ్లించకపోతే, నేడు ఇస్లాంను కూడ ఇతర మతాల మాదిరిగానే కేవలం కథల మతంగా, నిర్జీవ మతంగా అర్థం చేసుకునేవారు. మరల ఇలా తెలిపారు. నిర్జీవ మతం ఇతరులకు జీవితాన్ని ఇవ్వదు, కానీ నేడు ఇస్లాం జీవితాన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. కాని దేవుని సాంప్రదాయమేమనగా, దేవుడు తన పనులను సాధనాలు మరియు కారణాల రహితముగా పూర్తి చేయడు. అయితే ఈ మార్గాలు ప్రజలకు కనిపించవచ్చు లేదా కనిపించకపోవచ్చు ఇది మరొక అంశం. మొత్తానికి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మానవ అవగాహనతో సంబంధం లేకుండా అటువంటి మార్గాలను ఉపయోగిస్తాడు. నిస్సందేహంగా, కారణాలు మరియు మార్గాలు ఉన్నాయి. అదేవిధంగా, స్వర్గపు వెలుగులు దిగి భూసంబంధమైన మార్గాల ఆకారాన్ని తీసుకుంటాయి.” సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నుండి దిగివచ్చే దివ్య కాంతి తన ఉద్దేశ్యాన్ని నెరవేర్చుకోవడానికి విభిన్న రూపాల్లో మరియు వివిధ మార్గాల్లోకి రూపాంతరం చెందుతుంది. అల్లాహ్ పనిని పూర్తిచేయుటకు దోహద పడుతాయి. మరల ఇలా తెలిపారు. “అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శకంను అంధాకారం మరియు తప్పుదారిలో మునిగిపోయి ఉండడాన్ని చూశాడు. నలువైపుల నుండి నల్లటి చీకటి మేఘాలు భూమిని కమ్ముకున్నప్పుడు, చీకటిని పారద్రోలడానికి మరియు తప్పుదారిని మార్గదర్శకత్వం మరియు ధర్మ మార్గముగా మార్చడానికి ఫారన్ పర్వతాలపై సూర్యునిలా ప్రకాశించే దైవ ప్రవక్తను ప్రకాశింపజేశాడు. అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించారు. మరల ఇలా తెలిపారు. “కాలక్రమేణా, మతాధికారులు, ప్రజలు మరియు ముస్లింల చర్యలు ఆ అసలు కాంతిని బలహీనపరచడానికి ప్రయత్నించాయి కాబట్టి నేను ఈ యుగంలో అవతరించాను. ఆ కాంతిని వారు మసకబార్చలేదు. కాని వారి కన్నులకు అస్పష్టంగా మారింది. ఈ వెలుగు ఇప్పటికీ ప్రకాశిస్తుందని ప్రపంచానికి నిరూపించడానికి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నన్ను పంపాడు. మీరు ఈ కాంతిని చూడాలనుకుంటే, నా కళ్ళ ద్వారా దానిని చూడండి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నన్ను దీనికి ఒక మార్గంగా చేశాడు. నేను నిజంగా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ద్వారా పంపబడ్డాను. మీరు కోరుకుంటే నన్ను అంగీకరించండి లేదా మీరు కోరుకుంటే నన్ను తిరస్కరించండి. ఇది పూర్తిగా మీ నిర్ణయం. అయినప్పటికీ, నేను సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ద్వారా పంపబడ్డాననడంలో ఎటువంటి సందేహం లేదు. నన్ను అనుసరించే వారితో పాటు నేను కూడా దీనిని పూర్తిగా నమ్ముతున్నాను. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నన్ను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు పూర్తిగా విధేయుడిగా పంపాడు.”

**(మాల్ఫుజాత్, వాల్యూమ్ 1, పేజీలు 97-98, 1984)**

ఇస్లాంకు వ్యతిరేకంగా వ్యతిరేకత యుగం గురించి, వారు (అ) ఇలా తెలిపారు. “ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పునరుద్దరించునట్టి సమాజం మసీహ్ మౌవూద్ (అ) గారి జమాఅత్‌యే అవుతుంది.” వ్యతిరేకతను ఎదుర్కోవడానికి మరియు ఇస్లాంను పునరుద్ధరించడానికి, స్థాపించబడిన సమాజం ఖచ్చితంగా మసీహ్ మౌవూద్‌గారి జమాఅతే అవుతుంది. “ఈ కారణంగానే అహ్‌దీస్‌లలో సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మసీహ్ మౌవూద్‌కు తన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆధారంగా ‘సిలువను విచ్ఛిన్నం చేసేవాడు’ అని నామకరణం చేశాడు. వాస్తవం ఏమిటంటే, ప్రతి సంస్కర్త (ముజద్దిద్) ఆ సమయంలో ప్రబలంగా ఉన్న రుగ్మతలను సరిదిద్దడానికి వస్తాడు. నేడు దేవుని కొరకు ఆలోచించినచో క్రైస్తవ మోక్ష భావనకు మద్దతుగా కలం మరియు నాలుకను ఎంత శక్తివంతంగా ఉపయోగించారో స్పష్టమవుతుంది, ఒకవేళ చరిత్ర పేజీలను తిప్పి చూస్తే ఈ యుగంలో తప్పుడు సిద్ధాంతానికి మద్దతు ఇచ్చినంతగా మరే ఇతర యుగంలో ఇంతగా ఇచ్చినట్లు కనిపించదు” ఇంతగా మరే ఇతర యుగంలో నిరూపించ బడలేదు. “ నేడు క్రైస్తవ మతం యొక్క ఈ రుగ్మతను సమర్థించే ప్రతిపాదకులు వారి రచనలలో చాలా తీవ్రస్థాయికి వెళ్ళారు.” **(మాల్ఫుజాత్, సంపుటి1, పేజీ. 205-206, ఎడిషన్ 1984)**

క్రైస్తవ మతం ప్రతిచోటా ప్రబలంగా ఉండేది, ఆ కాలంలో అది ప్రత్యేకంగా ప్రబలంగా ఉండేది, నేను చెప్పినట్లుగావారు తమ సందేశాన్ని చాలా దూరం వ్యాప్తి చేశారు. ముస్లింలు కూడ క్రైస్తవ మతాన్ని వేగంగా స్వీకరించసాగారు. అప్పటి వలె ఇంతకు ముందు ఎప్పుడూ కూడ ఇంత తీవ్రంగా క్రైస్తవ ప్రచారం జరగలేదు. అందువల్ల, దీనిని ఎదుర్కోవడానికి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మసీహ్ మౌవూద్ (అ) పంపాడు.

మరల ఇలా తెలిపారు. “నిజమైన దైవ ఏకత్వం మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్రత, గౌరవం మరియు సత్యం మరియు అల్లాహ్ గ్రంథం యొక్క దైవిక మూలంపై అన్యాయమైన మరియు తీవ్రమైన ఆరోపణలు మోపబడినప్పుడు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క పౌరుషం సిలువను విచ్ఛిన్నం చేసేవాడిని పంపించుటకు సిద్ధపడదా?. వాస్తవం ఏమిటనగా, నేటి కాలంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా, అల్లాహ్ తాలా వాగ్దానం ప్రకారం సిలువను విచ్ఛిన్నం చేసేవాడు అవతరించవలెను. మనం జీవిస్తున్నటు వంటి నేటి కాలంలో క్రైస్తవ మతం గతంలో ఉన్నట్లుగా అదే ఆధిపత్యాన్ని కలిగి ఉండకపోవచ్చు, కాని వాస్తవానికి మాత్రం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్రత, గౌరవం, సత్యతపై ముమ్మాటికి దాడులు జరుగుతున్నాయి. అదే విధముగా పవిత్ర ఖురాన్‌పై కూడ దాడులు కొనసాగుతున్నాయి. నేడు అన్నిచోట్ల, అనేకమైన ప్రజలు హేయమైన చేష్టలకు పాల్పడుతున్నారు. నాస్తికులు, లౌకికవాదులు, ఇస్లాం వ్యతిరేకులు మరియు వివిధ ఇతర మతాల అనుసరించునట్టి విభిన్న సమూహాలకు చెందిన వ్యక్తులు ఈ దాడులలో సిగ్గు లేకుండా మరియు అభ్యంతరకరంగా పాల్గొంటున్నారు. నేడు ఇట్టి వ్యక్తులను నిర్ణయాత్మకంగా తిరస్కరించడం, సహేతుకమైన సమాధానాలను అందించడం, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవం, పవిత్రత మరియు నిజాయితీని నిలబెట్టడం మరియు పవిత్ర ఖురాన్‌ను కాపాడుకోవడంలో కీలక పాత్ర పోషించడం మసీహ్ మౌవూద్ (అ) జమాఅత్ యొక్క బాధ్యత. మరల ఇలా తెలిపారు. “సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన వాగ్దానం **ఇన్నా నహ్‌ను నజ్జల్‌నజ్జిక్‌ర వ ఇన్నా లహూ లహాఫిజూన్** ను మరచిపోయాడా?. నిశ్చయముగా గుర్తుంచుకోండి. అల్లాహ్ తాలా వాగ్దానంలను నెరవేర్చువాడు. ” నేనే ఖుర్‌ఆన్ ను అవతరింప జేశాను, కావున నేనే దానిని కాపాడుతాను అని అల్లాహ్ తాలా వాగ్దానం చేశాడు. “నిశ్చయంగా, దేవుని వాగ్దానాలు సత్యమని గుర్తుంచుకోండి.” అల్లాహ్ పవిత్ర ఖురాన్‌ను పంపినప్పటి నుండి, దానిని రక్షిస్తానని వాగ్దానం చేశాడు. అల్లాహ్ తన వాగ్దానాలకు కట్టుబడి ఉంటాడు “ తన వాగ్దానానికి అనుగుణంగా, అతను ప్రపంచానికి ఒక హెచ్చరించు వాడిని పంపాడు మరియు ప్రపంచం అతన్ని అంగీకరించకపోయినా, సర్వశక్తిమంతుడైన దేవుడు ఖచ్చితంగా అతన్ని అంగీకరిస్తాడు మరియు అపారమైన శక్తివంతమైన దాడులతో అతని సత్యాన్ని ప్రదర్శిస్తాడు. సర్వశక్తిమంతుడైన దేవుని వాగ్దానానికి అనుగుణంగా, నేను మసీహ్ మౌవూద్‌గా అవతరించాను అని నేను మీకు నిజాయితీగా చెబుతున్నాను. మీరు కోరుకుంటే అంగీకరించండి లేదా మీరు ఇష్టపడితే నన్ను తిరస్కరించండి. కానీ గుర్తుంచుకోండి, మీ తిరస్కరణ ఏమీ చేయలేదు. దేవుడు కోరుకున్నది ఖచ్చితంగా జరుగుతుంది, ఎందుకంటే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ముందే బరాహీనే అహ్మదియ్యతలో **సదఖల్లాహు వ రసూలుహు వకాన వఅదన్ మ్మఫ్ఊల** (మల్ఫూజాత్ సంపుటి 1, పేజి 206, ఎడిషన్ 1984) “‘అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త సత్యాన్ని పలికారు, మరియు ఈ వాగ్దానం తప్పక నెరవేరుతుంది.’”

కాబట్టి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి సత్యసంధత ప్రపంచం అంతటా వ్యాపించడం చాలా ముఖ్యం, వ్యాపించ వలసి ఉన్నది, వ్యాపిస్తుంది. ఎందుకంటే వారు (అ) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు విధేయుడిగా అవతరించి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకువచ్చిన మతాన్ని ప్రచారం చేయడానికి వచ్చారు, అది అంతిమ మతం. సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌యే ఈ మతాన్ని ఈ ప్రపంచానికి పంపాడు, అతడే దీనిని ప్రపంచ మంతట వ్యాప్తి చేయును. ఇందుకు ముస్లింలు లేదా ముస్లిమేతరులు ఎవరు వ్యతిరేకించినా, వారి వ్యతిరేకత చివరికి విఫలమవుతుంది, వృధా అవుతుంది.

వారు (అ) ఇలా తెలిపారు. “ ఎందుకు వచ్చావు? అని మీరు ప్రశ్నిస్తున్నారు. చాలా మంది ముస్లింలు ఈ ఆరోపణను లేవనెత్తుతున్నారు. వారు (అ) ఇలా తెలిపారు. ముస్లింల నడవడికే ఒక సంస్కర్త అవసరం ఉన్నదని కోరుకోవడం లేదా? మీరే సమాధానం ఇవ్వండి. ఎందుకు పంపబడ్డారని ముస్లిం మత గురువులు ఒక గందరగోళాన్ని లేవనెత్తుతున్నారు. ముందుగా మీ నడవడికను చూసుకోండి. మీ నడవడికయే ఒక సంస్కర్త కావాలని కోరుకుంటున్నది. ఈ విషయాన్నే వివరిస్తూ మరొక చోట వారు (అ) ఇలా అన్నారు. “ ఒకవేళ ముసల్మానులు అనబడే వారి పనులు సత్కార్యములైనచో మరి ఎందుకు సానుకూలమైన ఫలితము వెలువడడం లేదు?” మరల ఇలా తెలిపారు. “ఈ ప్రజలు అర్థం చేసుకోవడం లేదు. ” పైగా “ ఇస్లాంకు విరుద్ధమైన ఏ నడవడిక మాలో ఉన్నది?” అని ప్రశ్నిస్తుంటారు. “మేము లా ఇలాహ్ ఇల్లల్లాహ్ అని పలుకుతాము, నమాజ్‌లు చేస్తాము, రమజాన్ మాసంలో ఉపవాసాలు ఉంటాము. జకాత్ చెల్లిస్తాము. కాని ” మరల వారు ఇలా తెలిపారు. “వారి ఈ చర్యలన్నీ సత్కార్యపు పరిదిలోకి రావడం లేదు. కేవలం అవన్నియు పొట్టును పోలి ఉన్నాయి అని నేను తెలియజేస్తున్నాను. అవి కేవలం తృణధాన్యాలు లేని పొట్టు లాంటివి. నిజానికి వారు చేస్తున్నవి సత్కార్యములైనచో మరి ఎందుకు సానుకూలమైన ఫలితములు వెలువడడం లేదు?. ”

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సత్కార్యములు సానుకూల ఫలితాలను ఇస్తాయని వాగ్దానం చేశాడు, కానీ అలా ఎందుకు జరగడం లేదు? ఈ యుగపు ముస్లింల దయనీయ పరిస్థితి ముసల్మానులలో ఏదో తప్పు ఉందని, ఎక్కడో ఏవో బలహీనతలు

ఉన్నాయని సూచించడం లేదా? ఎంతో కొంత లోపం ఉందది, ఎక్కడో పొరపాటు జరుగుతుంది. అందువలనే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వాగ్దానం నెరవేరడం లేదు. వారు (అ) ఇలా అన్నారు "అన్ని రకాల అవినీతి మరియు కల్తీల నుండి స్వచ్ఛంగా ఉన్నప్పుడే అట్టి కార్యములు సత్కార్యములు అనబడుతాయి. కాని వారిలో ఈ లక్షణాలు ఎక్కడ దొరుకుతాయి?" **(మాల్ఫుజాత్, వాల్యూమ్. 1, పేజి 343)**

మేము నమాజ్‌లు చదువుతున్నాము మరియు ఉపవాసం ఉంటున్నాము అని వాగ్దానాలు చేస్తున్నారు. కానీ వారిలో నిష్టావరత లేదు. వారు తమ పరిస్థితులను స్వయంగా అంచనా వేసుకున్నప్పుడే వారిలో ఈ చెడు లక్షణాలు ఉన్నాయో లేదో తెలుస్తుంది.

మరల ఇలా తెలిపారు. "ఈ కాలపు పరిస్థితులు సంస్కర్త అవసరాన్ని సూచిస్తున్నాయి. వాస్తవానికి, వారు లేవనెత్తిన నినాదం ఇదే. కొంతమంది మనకు సంస్కర్త అవసరం ఉన్నదనే నినాదాన్ని లేవనెత్తుతారు. ముస్లిం ప్రపంచం యొక్క స్థితిని చూసినప్పుడు, ఎవరైనా వచ్చి వారిని సంస్కరించాల్సిన అవసరం ఉందని అర్థమవుతుంది, కానీ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పంపిన వారిని వారు అంగీకరించడం లేదు. ఈ విషయాన్నే వారు (అ) ఒక చోట ఇలా తెలిపారు. క్రైస్తవులు ఇస్లాంకు వ్యతిరేకంగా దాడులు ప్రారంభించిన విధానం లేదా ఇతర మతాల అనుచరులు లేదా నాస్తికుల దాడి మరియు ముస్లింలు ఈ దాడులకు బలైపోతున్న విధానం, తద్వారా వారు మతం నుండి దూరమవుతున్న విధానం, ప్రజలను సరైన మార్గం వైపు నడిపించడానికి ఒక సంస్కర్త రావాల్సిన అవసరం ఉందని సూచిస్తుంది. కావున నేటి కాలంలో అల్లాహ్ తాలా నన్నే ఆ సంస్కర్తగా అవతరింపజేశాడు. వారు (అ) మరల ఇలా తెలిపారు. " ఇలాంటి పరిస్థితులలో ముసల్మానులు తమ వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోయినా కూడ, ఇప్పటి వరకు మసీహ్ ఎందుకు అవతరించలేదు? అని పిచ్చివారి వలే అన్వేషించవలసి ఉండెను. నేను వారికి ఎలాంటి ఆధారమును చూపించక పోయినా కూడ నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా వారు అన్వేషించవలసి ఉండెను. అంతేగాని వారు తమ తగాదల పరిష్కారం కోసం పిలువవలసి ఉండకూడదు. ఎందుకనగా వారి పని సిలువను విచ్ఛిన్నం చేయడం. మసీహ్ అవతరించినచో అతడు క్రైస్తవ మతాన్ని రద్దు చేయును. నాస్తికుల భావజాలంను తొలిగించును. అధర్మ భావజాలంను రద్దుచేయును. కాలానికి అతని అవసరమే ఉన్నది. వారు వాగ్దానం చేసిన కాలానికి, నేటి కాలానికి కూడ ఇట్టి అవసరమే ఉన్నది. అందుకే వారు (అ) ఇలా తెలిపారు. అందుకే అవతరించు నట్టి సంస్కర్త పేరు మసీహ్ మౌవూద్ అని నామకరణం చేయడమైనది. ఒకవేళ ముల్లాలు మానవ జాతి శ్రేయస్సును ఆశించుచున్నచో, వారి ప్రగతిని కోరుకుంటున్నచో మనతో వ్యవహరిస్తున్నట్లుగా వారు ఎన్నడు వ్యవహరించేవారు కాదు. మనకు వ్యతిరేకముగా ఫత్వాలు జారి చేసి వారు ఏమి సాధించారో ఒక్కసారి ఆలోచించుకోవలసి ఉండెను. ఫలాన విధముగా జరుగాలని అల్లాహ్ నిశ్చయించుకున్నచో అలా జరుగకుండా ఎవరు అడ్డుకోగలరు. మన ఈ వ్యతిరేకులు నిజానికి మన సేవకులు, కూలీల వంటి వారు. ఏదో ఒక విధముగా వారు మన సందేశాన్ని తూర్పు, పశ్చిమ దేశాల వరకు వ్యాపింప జేస్తున్నారు. ఈ వ్యతిరేకుల వలన కూడ మన సందేశం వ్యాపిస్తుంది. వారి వ్యతిరేకత మనకు చాలా పెద్ద ప్రచార అస్త్రం.

**(మాల్ఫుజాత్, 1984, వాల్యూమ్. 1, పేజీలు. 397-398)**

కాబట్టి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సమాజాన్ని నాశనం చేయడానికి వారు ఎంత ప్రయత్నించినా, ఆ ప్రయత్నాలే వారి సందేశాన్ని ప్రచారం చేయడానికి సాధనంగా మారతాయి.

మరొక చోట వారు (అ) ఇలా తెలిపారు: "అల్లాహ్ కరుణామయురాలైన తల్లి కంటే దయగలవాడు. ఆయన తన ప్రాణులు వృధా కావాలని కోరుకోడు. ఆయన మీకు మార్గదర్శకత్వం మరియు కాంతి మార్గాలను వెల్లడిస్తాడు. కానీ ఆ మార్గాల్లో నడవడానికి, మీరు మీ విజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి మరియు మీ ఆత్మలను శుద్ధి చేసుకోవాలి. నేలను దున్ని సాగు చేయనంత వరకు విత్తనాలు విత్తడం సాధ్యంకానట్లే ఆత్మలు కఠినమైన ప్రయత్నం మరియు కఠినమైన స్వీయ-క్రమశిక్షణ ద్వారా శుద్ధి చేయబడనంత వరకు స్వచ్ఛమైన విజ్ఞానము స్వర్గం నుండి దిగిరాదు.

ఈ యుగంలో, దేవుడు అపారమైన కృపను చూపించాడు మరియు అతడు తన మతం మరియు హజ్రత్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పక్షంలో పౌరుషాన్ని ప్రదర్శిస్తూ, అట్టి తేజస్సు వైపు ప్రజలను పిలుచుట కొరకు అతడు మీలో మాట్లాడుతున్న ఒక మానవున్ని అవతరింపజేశాడు. ఒకవేళ నేటి కాలం అవినీతి మరియు అస్తవ్యస్తతతో బాధపడకపోతే మరియు మతాన్ని నిర్మూలించడానికి ఇప్పుడు చేపట్టినటు వంటి ప్రయత్నాలు చేపట్టకపోతే, అప్పుడు ఎటువంటి సమస్య ఉండేది కాదు. కాని ప్రస్తుతం, తూర్పు నుండి పడమర వరకు" కుడి ఎడమల వైపు "ఉన్న దేశాలు ఇస్లాం యొక్క అన్ని జాడలను తొలగించడంలో నిమగ్నమై ఉన్నాయని మీరు గమనించవచ్చు. "

**(మాల్ఫుజాత్, వాల్యూమ్. 1, పేజీ. 72-73, ఎడిషన్ 1984)**

ఈ ప్రయత్నాలు ప్రస్తుత కాలంలో బాగా పెరిగాయి.

ఇస్లాంకు వ్యతిరేకత లేకపోతే, మసీహ్ మౌవూద్ అవతరణ అవసరం ఉండేది కాదు. కానీ నేడు మనం చూస్తున్న విషయం ఏమిటనగా, నేటి నుండి 136 సంవత్సరాల ముందు, వారు (అ) ప్రకటన చేసినప్పుడు. ఆ కాలం నుండి నేటి వరకు ఈ వ్యతిరేకత పెరుగుతూనే ఉంది.

వారు (అ) మరొక చోట ఇలా తెలిపారు: నేను ఒక వ్యాపారం ప్రారంభించానని మీరు నన్ను అంటున్నారు. అనగా వ్యతిరేకులు అంటున్నారు. నేను ఎలాంటి వ్యాపారం చేయడం లేదు. మసీహ్ మౌవూద్ కార్యము ధర్మమును విస్తరింప జేయడం. ధార్మిక కార్యము. హాఁ ఒకవేళ ఎవరైన వ్యాపారం అని పేరు పెట్టదలచినచో దీనిని ధార్మిక వ్యాపారం అని పిలవండి. వారు (అ) మరల ఇలా తెలిపారు. ఒకవేళ మీరు నాతో వాస్తవాన్ని తెలుసుకోవాలనుకున్నచో, నేను ప్రాపంచిక పరంగా ఒక మృతుడి లాంటి వాడినని అర్థం చేసుకోండి. ప్రాపంచిక వ్యాపార పరంగా చూసినచో నేను మృతుడి లాంటి వాడిని. నేను కేవలం ధార్మిక వ్యక్తిని. నా కార్యకలాపాలన్నియు ధార్మికతకు చెందినవే. ఏ విధముగానైతే ఇస్లాంలో మహాత్ములు, ఇమాంలు ఉంటారో అదే విధముగా. అంతేగాని మాకు ఎలాంటి నూతన పద్ధతి లేదు. వాస్తవానికి ప్రజలలో ఉన్నటు వంటి సిద్ధాంత విధానం, నిజానికి అది వారికి అన్ని విధాలుగా నష్టకరమైనది, దానిని దూరం చేయాలనుకుంటున్నాను. భయంకరమైన సిద్ధాంతాలను దూరం చేయాలనుకుంటున్నాను. ప్రజల మనస్సులో నుండి తీసివేయాలనుకుంటున్నాను. అందుకే ఇదే నా ఏకైక లక్ష్యం మరియు ఆకాంక్ష. ఎందుకనగా కొన్ని దురాచారాలు అలవర్చుకున్నారు. కొన్ని తప్పుడు విశ్వాసాలు ఇస్లాంలో జన్మించాయి. మేము వాటి నుండి ప్రపంచాన్ని, ముసల్మానులను కాపాడాలి. ఖుర్‌ఆన్‌కరీం బోధించినటు వంటి నిజమైన ఇస్లాంను వ్యాపింప జేయాలి. ఇదే నా అవతరణ యొక్క ముఖ్యోద్దేశం. అదే విధముగా ఇతర మతాల, అసత్య మతాల వాస్తవాలను తెలియజేయడం కూడ నా పని. వారు (అ) ఇలా తెలిపారు. నేను ఇతర అసత్య మతాల వాస్తవాలను కూడ విడమర్చి చెప్పాలి. ఇదే నా ముఖ్యోద్దేశం. ఇస్లామీయ తేజస్సును ప్రదర్శించడం నా లక్ష్యం. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రభావంను, స్థాయిని ప్రపంచంలో సుస్థిర పర్చడం నా అతి ప్రధాన లక్ష్యం.

**(మల్ఫూజాత్ సంపుటి 5, పేజి 167, ఎడిషన్ 1984)( మల్ఫూజాత్ సంపుటి 1, పేజి 310, ఎడిషన్ 1984)**

మరల వారు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఉన్నత స్థితిని గూర్చి ఇలా తెలిపారు. " "కాబట్టి గుర్తుంచుకోండి, పవిత్ర గ్రంథాన్ని (అంటే, పవిత్ర ఖురాన్) అవతరింపజేయడంలో మరియు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరింప జేయడంలో అల్లాహ్ ప్రపంచానికి ఒక అద్భుతమైన కరుణా చిహ్నాన్ని ప్రదర్శించాలని కోరుకున్నాడు. దీని కోసం, అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు: **వమా అర్సల్‌నాక ఇల్లా రహ్మతన్ లిల్ ఆలమీన్.** అదే విధముగా ఖుర్‌ఆన్ కరీం అవతరణను గూర్చి **హుదన్ లిల్ ముత్తఖీన్** అని తెలిపాడు. "ఇవి చాలా గొప్ప లక్ష్యాలు, వీటికి సాటి మరెక్కడ కనిపించవు. అందుకే " మరల వారు ఇలా తెలిపారు. " అల్లాహ్ తాలా, వివిధ ప్రవక్తలలో ఉన్నటు వంటి వివిధ మహాత్మ్యములన్నియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికిలో పొందుపరచాలని కోరుకున్నాడు. మరియు అదే విధముగా వివిధ గ్రంథాలలో ఉన్నటు వంటి విశిష్టతలను, మహిమలను పవిత్ర ఖురాన్‌లో పొందుపరచాలని కోరుకున్నాడు. అదే విధముగా గత మతాలలో ఉన్నటు వంటి లక్షణాలన్నీ ఈ సమాజంలో సమీకరించబడాలని కోరుకున్నాడు. అందువల్ల, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మనం ఈ శ్రేష్ఠతలను సాధించాలని కోరుకుంటున్నాడు. కాబట్టి దేవుడు మనకు ఈ అత్యున్నత శ్రేష్ఠతలను ప్రసాదించాలని కోరుకుంటున్నట్లే, ఆయన మనకు సమాన స్థాయిలో సామర్థ్యాలను అనుగ్రహించాడని మనం మర్చిపోకూడదు. ఎందుకంటే మనకు బలంతో కూడిన సామర్థ్యాలు ఇవ్వబడకపోతే, మనం ఈ శ్రేష్ఠతలను ఏ విధంగానూ సాధించలేకపోయేవాళ్ళం."

**(మల్ఫూజాత్, వాల్యూమ్. 1, పేజీ. 340-341, ఎడిషన్ 1984)**

ఈ విధంగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మనకు ఈ సామర్థ్యాలను, బోధనను ప్రసాదించాడు మరియు మన లక్ష్యాన్ని కూడా వివరించినప్పుడు, ఆ లక్ష్యాలను సాధించడానికి అన్ని విధాలుగా ప్రయత్నించడం మన బాధ్యత. ఈ విషయాన్నే అనగా ఈ ప్రపంచంలో అవతరించడానికి గల నా కారణం ఇదే అని వారు (అ) తెలిపారు. అందుకే అల్లాహు తాలా నన్ను పంపినాడు. ఆయా బోధనలను గూర్చి తెలియజేస్తూ వారు (అ) ఇలా తెలిపారు. కావున ఈ విషయాలను క్షుణ్ణంగా పరిశీలించండి. అదే విధముగా నన్ను వ్యతిరేకించడానికి బదులు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకవచ్చిన బోధనలను మనం ఏ విధముగా ప్రపంచంలో వ్యాపింపజేయగలం అని ఆలోచించాలి. వారు (అ) ఇలా తెలిపారు. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణమైన ప్రవక్త. " అల్లాహ్ తాలా మనకు విశ్వాసుల నాయకుడైన, దివ్యజ్ఞాన నాయకుడైన, ప్రవక్తల నాయకుడైన ప్రవక్తను అనుగ్రహించాడు. అదేవిధంగా, సర్వశక్తిమంతుడైన దేవుడు ఆ ప్రవక్త (స) పై సమగ్ర గ్రంథమైన, దైవ గ్రంథాల సమ్మేళనంను అవతరింపజేశాడు, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తల నాయకుడు. హుజూర్ (స) పై ప్రవక్తుత్వం ముగిసింది. ఒకరిని గొంతు నలిపి చంపినట్లుగా ఈ ప్రవక్తత్వం ముగిసిపోలేదు. ఈ రకమైన 'ముగింపు' గౌరవ ప్రదమైనది కాదు. వాస్తవానికి,

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై ప్రవక్తత్వం ముగిసింది అనే పదానికి అర్ధమేమనగా, హుజూర్ (స)పై ప్రవక్తుత్వ మహత్యములు ముగించుకున్నాయి. మరో మాటలో చెప్పాలంటే, ఆదాము ప్రవక్త నుండి మరియమ్మ కుమారుడు జీసస్ వరకు ప్రవక్తలకు ఇవ్వబడిన వివిధ విశిష్టతలన్నింటిని – "కొందరికి కొన్ని లక్షణాలు మరియు ఇతరులకు వేర్వేరు లక్షణాలు – అన్నియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంలో మమేకం చేయడం జరిగింది. ఈ విధంగా హుజూర్ (స) ప్రవక్తల నాయకులైనారు. అదే విధంగా, వివిధ పుస్తకాలలో ఇవ్వబడిన అన్ని బోధనలు, మార్గదర్శకత్వంలు మరియు అంతర్దృష్టులు అన్నియు పవిత్ర ఖురాన్‌లో మమేకం చేయడమైనది. అందువల్ల పవిత్ర ఖురాన్ 'దైవ గ్రంథాల తలమానికం'గా మారింది."

**(మల్ఫుజాత్, వాల్యూమ్. 1, పేజీ. 341–342, ఎడిషన్ 1984)**

మరల వారు (అ) ఇలా తెలిపారు. " ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ను ఖాతమున్నబియ్యీన్ గా విశ్వసించడం లేదని నాపై మరియు నా జమాఅత్ సభ్యులపై ఆరోపణలు చేస్తుంటారు. ఇది పూర్తిగా అసత్యం. మేము ఎంతటి నమ్మకంతో, విశ్వాసంతో, అవగాహనతో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్ గా విశ్వసించుతామో , నమ్ముతామో అందులో లక్షవ వంతు కూడ ఇతరులు విశ్వసించరు. వారిలో ఇలాంటి అభిమతమే లేదు. ఖతమే నబువ్వత్‌లో ఉన్నటు వంటి ఖాతముల్ అన్బియా యొక్క వాస్తవికతను, ఆంతర్యమును వారు అర్థమే చేసుకోలేదు.

వారు ఈ పదాన్ని వారి పూర్వీకుల నుండి మాత్రమే విన్నారు, కానీ వారికి దాని నిజమైన భావం గురించి తెలియదు. ప్రవక్తత్వ ముద్ర అంటే ఏమిటో మరియు ఈ భావనను విశ్వసించడం అంటే ఏమిటో కూడ వారికి తెలియదు. అయితే, మేము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియాఅ అని పరిపూర్ణ అంతర్దృష్టితో విశ్వసిస్తామని అల్లాహ్ కు బాగా తెలుసు. అంతేకాకుండా, సర్వశక్తిమంతుడైన దేవుడు "ప్రవక్తత్వ ముద్ర యొక్క నిజమైన భావాన్ని మాపై ఎంతగా వెల్లడి చేశారంటే, మాకు లభించిన ఆ దివ్యజ్ఞానంతో మేము ఒక ప్రత్యేక అనుభూతిని పొందుతున్నాము.కేవలం ఈ చెలిమ నుండి సేవించి అనుభూతిని పొందినవారు తప్ప దానిని ఎవరు కూడ అంచనా వేయలేరు. ."

**(మల్ఫుజాత్, వాల్యూమ్. 1, పేజీలు 341–342, ఎడిషన్ 1984)**

మొత్తానికి ఇవి హుజూర్ (అ) గారి బోధనలు. ఇది హుజూర్ (అ) గారి స్థాయి. ఇది వారి లక్ష్యము. దీని కోసమే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అవతరించారు. ఇందుకు కోసమే వారు (అ) జమాత్‌ను స్థాపించారు. ఇందుకోసమే మీరు త్యాగాలు చేయండని, ఈ సందేశాన్ని ప్రపంచమంతట వ్యాపింప జేయమని, మరియు హజ్రత్ ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మంను ప్రపంచ మంతట వ్యాపింప జేయమని వారు (అ) తమ జమాఅత్‌ను ఆదేశించారు. అంతేగాకుండా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అధికారాన్ని ప్రపంచంలో స్థాపించబడే వరకు, ఏకేశ్వరుడైన అల్లాహ్ అధికారం ప్రపంచంలో స్థాపించబడే వరకు విశ్రాంతి తీసుకోకూడదని తెలిపారు. మసీహ్ మౌవూద్ అవతరణ ఉద్దేశ్యం కూడ ఇదే. ఇది మన మతం యొక్క ప్రాముఖ్యత. ఒకవేళ మనం మన మత ప్రాధాన్యతను అర్థం చేసుకుని, మనం మన బైఅత్ ప్రమాణానికి న్యాయం చేసేవారిగా భావిస్తే, మనం కూడా ఈ విషయాల గురించి ఆలోచించాలి. ఈ లక్ష్యాలను మనం నెరవేర్చుకున్నప్పుడు, మన జీవిత ఉద్దేశ్యాన్ని అలాగే మన బైఅత్ యొక్క ఉద్దేశ్యాన్ని సాధించిన వారము అవుతాము. మరియు అల్లాహ్ యొక్క ప్రీతిని మరియు సాన్నిధ్యాన్ని పొందువారము అవుతాము.

రంజాన్ రోజులలో, దుఆల ద్వారా, మన విజ్ఞానాన్ని పెంచుకోవడం ద్వారా, పవిత్ర ఖురాన్ నేర్చుకోవడం మరియు సందేశాన్ని ఆచరణాత్మకంగా వ్యాప్తి చేయడం ద్వారా, మనం ఈ పనిలో అంకితభావంతో మమేకమై ఉండాలి, తద్వారా మనం ప్రపంచంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అఐహి వసల్లం జెండాను త్వరగా ఎగుర వేయవచ్చు మరియు ప్రపంచాన్ని ఒకే దేవుని ముందు సమర్పించవచ్చు. అల్లాహ్ అలా చేయడానికి మనకు వీలు కల్పించుగాకా!.

చివరగా, పాకిస్తాన్‌లోని అహ్మదీల కోసం నేను ప్రార్థనలు చేయమని అభ్యర్థిస్తున్నాను. అల్లాహ్ వారి పరిస్థితులను సులభతరం చేయుగాకా!. ఈ రోజుల్లో, ప్రత్యర్థులు అన్ని విధాలుగా హాని కలిగించడానికి ప్రయత్నిస్తున్నారు మరియు అన్ని విధాలుగా హాని కలిగించడానికి ప్రయత్నిస్తున్నారు. కొన్ని సార్లు మసీదుల మినార పేరుతో, కొన్ని సార్లు గోపురాల పేరుతో, కొన్ని సార్లు నమాజ్ చేస్తున్నారనే పేరుతో, అహ్మదీలకు హాని కలిగించే ఏకైక ఉద్దేశ్యం కోసం వారు ఏదైనా సాకు కోసం ఎదురు చూస్తున్నారు. అల్లాహ్ అహ్మదీయులందరిని రక్షించుగాకా!.

ముస్లిం ప్రపంచం కోసం కూడా ప్రత్యేకముగా ప్రార్థించండి. అల్లాహ్ వారికి విజ్ఞానం మరియు వివేకాన్ని ప్రసాదించి, వారి పరిస్థితులను మెరుగుపరచి, వారిపై దయ చూపుగాకా!.

పాలస్తీనియన్ ముస్లింలపై మరల ఒక కొత్త అన్యాయాల పరంపర ప్రారంభమైంది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారిని ఈ క్రూరత్వాల నుండి రక్షించుగాకా!. వారిపై దయ చూపుగాకా!.

**(12వ పేజి తరువాత)** పన్నులు చెల్లించాలని సలహా ఇచ్చారు మరియు పాకిస్తాన్ రక్షణ కోసం వీలైనంత ఎక్కువ మంది యువకులు సైన్యంలో చేరాలని ప్రోత్సహించారు. ఆ రోజుల్లో, పాకిస్తాన్ ప్రభుత్వం ఇస్లామిక్ ప్రభుత్వాన్ని స్థాపించడానికి ఏమీ చేయడం లేదని వార్తాపత్రికలు పేర్కొంటున్నాయి. "కానీ మనము ఇస్లాం పేరుతో పాకిస్తాన్‌ను అడిగాము." హజ్రత్ ముస్లేహ్–ఎ–మౌవూద్ రజి గొప్ప దూరదృష్టితో మార్గదర్శకత్వం అందించారు. చివరగా ఇలా అన్నారు: "కేవలం నినాదాలు చేయడం వల్ల ఒక దేశం విజయం సాధించదు. ఈ సమయంలో, అందరూ అల్లాహ్ గొప్పతనం కోసం నినాదాలు చేయడం ప్రారంభిస్తే, లేదా 'పాకిస్తాన్ వర్ధిల్లాలి, భారతదేశం నశించాలి' అని నినాదాలు చేయడం ప్రారంభిస్తే, అప్పుడు భారతదేశంలో ఒక ఎలుక కూడా నశించదు. (కేవలం నినాదం అసమర్థమైనది.) అయితే, నేను చెప్పిన అన్ని విషయాలను (అంటే, వారు రజి తన ప్రసంగంలో పేర్కొన్నది) అందరూ పాటించడం ప్రారంభిస్తే, వ్యాపారవేత్తలు పన్నులు చెల్లిస్తే, ప్రయాణికులు తమ రైలు టిక్కెట్ల కోసం చెల్లించకుండా ఉండటం మానేస్తే, యువత వ్యర్థ పనులలో తమ సమయాన్ని వృథా చేయకుండా విద్యను వెతకడంపై దృష్టి పెడితే, బలమైన యువత సైన్యంలో చేరితే, అధికారులు లంచాలు తీసుకోకుండా మరియు వారి అన్ని పనులను సమగ్రత మరియు నిజాయితీతో నిర్వహిస్తే, పాకిస్తాన్ ఆచరణాత్మకంగా బలపడుతూనే ఉంటుంది." అయితే, నేడు, పరిస్థితులు మరింత దిగజారినట్లు మనం చూస్తున్నాము. "మీరు 'పాకిస్తాన్ వర్ధిల్లాలి' అనే నినాదాన్ని ఎప్పుడూ లేవనెత్తకపోయినా, పాకిస్తాన్ ఇంకా అభివృద్ధి చెందుతుంది" అని వారు రజి ఇంకా చెబుతున్నారు. **(పాకిస్తాన్ కి తారక్కీ ఔర్ ఉస్ కే ఇస్తిహ్కామ్ కే సిల్సిలా మైం జరిన్ నసా'ఇహ్, అన్వర్–ఉల్–ఉలుమ్, వాల్యూమ్. 21, పేజీలు. 18–20)** ఈ నినాదాన్ని ఎవరు లేవనెత్తినా లేకపోయినా, పాకిస్తాన్ తన విజయాన్ని ప్రదర్శిస్తుంది.

యుద్ధానికి సంబంధించిన అనేక అంశాలు కూడా ఉన్నాయి. "రష్యా పరిస్థితి మరియు కొనసాగుతున్న సంఘర్షణ" అనే ఉపన్యాసమును నేను ఉదాహరణగా ఎంచుకున్నాను. రెండవ ప్రపంచ యుద్ధంలో రష్యా పోలాండ్‌లోకి ప్రవేశించినప్పుడు జరిగిన సంఘటన యొక్క విశ్లేషణ ఇది.

"రెండవ ప్రపంచ యుద్ధంలో రష్యా పోలాండ్‌లోకి ప్రవేశించినప్పుడు, హజ్రత్ ముస్లేహ్–ఎ–మౌవూద్ రజి ఒక వ్యాసం రాశారు, తరువాత అది 21 సెప్టెంబర్ 1939న దిన పత్రిక అల్ ఫజల్‌లో ప్రచురించబడింది. ఈ వ్యాసంలో, హజ్రత్ ముస్లేహ్–ఎ–మౌవూద్ రజి రష్యా పోలాండ్‌లోకి ప్రవేశించడానికి గల కారణాలను మరియు అది సాధించడానికి ప్రయత్నించిన లక్ష్యాలను నిశితంగా పరిశీలించారు. వారు రజి ఇలా గమనించారు: "రష్యా పోలాండ్‌ను విభజించాలని చూస్తుంది. దాని ఉద్దేశం సరిగా లేదు. అది జర్మనీతో ఒక కూటమిని ఏర్పరచుకుంది మరియు జర్మనీ పోలాండ్‌ను సులువుగా ఆక్రమించుకోవడానికి మరియు రక్తపాతం అవసరం లేకుండా పోలిష్ ప్రభుత్వాన్ని అంతం చేయడానికి పోలాండ్‌లోకి తన దళాలను పంపాలని నిశ్చయించుకుంది. ఈ వ్యూహం విఫలమైతే, జర్మనీ ఈ ఒప్పందం వలన పోలాండ్‌పై దాడి చేయడానికి మార్గం సుగమం అవుతుంది. ఇతర దేశాలు జోక్యం చేసుకోకపోతే, అంతా బాగానే ఉంటుంది మరియు వారి ప్రయోజనం కోసం, లేకపోతే జర్మనీ పోలాండ్‌ను చూర్ణం చేస్తుంది మరియు రెండు దేశాలు వాటి మధ్య దేశాన్ని విభజించుకుంటాయి." అంతేకాకుండా, తన వ్యాసంలో, హజ్రత్ ముస్లేహ్–ఎ–మౌవూద్ రజి యుద్ధం తర్వాత భవిష్యత్తులో జరిగే సంఘటనల గురించి లోతైన అంతర్దృష్టిని అందించాడు, మిత్రరాజ్యాల దేశాలకు తన వివేకవంతమైన మరియు తెలివైన మార్గదర్శకత్వాన్ని అందించాడు. **(రుస్ ఔర్ మౌజూదా జంగ్, అన్వర్–ఉల్–ఉలుమ్, వాల్యూమ్. 15, పేజీలు. 13–14)** అందువలన, పోలాండ్ చివరికి తప్పించుకోబడింది.

ఇప్పటికే చెప్పినట్లుగా, హజ్రత్ ముస్లేహ్–ఎ–మౌవూద్ రజి అంతర్జాతీయ వ్యవహారాలపై లోతైన అంతర్దృష్టి కలిగి ఉన్నారు మరియు వారు రజి అనేక ఇతర సంబంధిత అంశాల గురించి రాశారు. నేను ఉదహరించి నట్లుగా, వారు రజి తన వ్యాఖ్యానాలు వంటి మతపరమైన సాహిత్యాన్ని అసాధారణంగా విస్తారంగా రాశారు. వారు రజి జుమా ప్రసంగాలు, జమాత్ యొక్క వివిధ సమావేశాలలో చేసిన ప్రసంగాలు మరియు వివిధ సందర్భాలలో చేసిన ప్రసంగాలను విజ్ఞానభరితమైన నిధిగా చెప్పవచ్చును.

తఫ్సీర్–ఎ–కబీర్ మొదట 10 సంపుటాలుగా ఉండెను. ఇప్పుడు హజ్రత్ ముస్లేహ్–ఎ–మౌవూద్ రజి యొక్క అదనపు గమనికలతో జోడించి మరియు విషయాలను మరింత వివరంగా వివరించే 15 సంపుటాలుగా ప్రచురించబడింది. ఇంకా, మరిన్ని గమనికల ఆధారంగా అదనపు అధ్యాయాలపై వ్యాఖ్యానం పొందబడింది మరియు అవి సమీక్షలో ఉన్నాయి. ఇవి ప్రచురించబడిన తర్వాత, ఇది 30 సంపుటాలకు విస్తరించే అవకాశం ఉంది ఎందుకంటే ఇది 30,000 పేజీలను కలిగి ఉంటుంది.

ఈ విధంగా, అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన భవిష్యవాణి హజ్రత్ మిర్జా బషీర్–ఉద్–దిన్ మహమూద్ అహ్మద్ రజి ద్వారా ప్రతి అంశంలో నెరవేరడంను చూశాము. నేను మీకు కొన్ని ఉదాహరణలను మాత్రమే ఇచ్చాను.

ఈ గొప్ప విజ్ఞానం యొక్క భాండాగారాన్ని చదవడానికి మనం ప్రయత్నించాలి. దీనిలోని అనేక అంశాలు నేటి పరిస్థితులకు చాలా సందర్భోచితంగా ఉంటాయి మరియు మనం దాని నుండి అపారమైన ప్రయోజనాన్ని పొందవచ్చు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మనకు అలా చేయగల సామర్థ్యాన్ని ప్రసాదించుగాకా!.

# జుమా ప్రసంగము

**అల్లాహ్ తాలా వారితో ఎన్నో గొప్ప గొప్ప విజ్ఞాన, ధార్మిక మరియు వ్యవస్థీకరణ పనులను చేయించారు. వారి ముందు గొప్ప గొప్ప విద్యావంతులు కూడ పిల్లలవలే ఉండిపోయారు. నిజానికి పిల్లలుగానే మిగిలిపోయారు. వారి 52 సంవత్సరాల ఖిలాఫత్ కాలం ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం.**

---

**" ముసల్మానులు తమ తప్పుల నుండి ప్రాయశ్చిత్తం చేసుకోని అల్లాహ్ తాలా వైపు ఆసక్తిని చూపవలెను. ముందుగా స్వయముగా ఇస్లాంను అర్థం చేసుకోవాలి. దాని వాస్తవికతను తెలుసుకోవాలి. ఇతరులకు తెలియ జేయాలి. తద్వారా నేటి కాలంలో ముసల్మానులపై పడుతున్న కష్టాలు, ఇబ్బందులు దూరమైతాయి. .... ఒకవేళ ధర్మం కొరకు వారు ప్రచారం చేయకున్నచో, ఒకవేళ అల్లాహ్ తాలా ఆదేశానుసారం వారు ఈ అసాధారణమైన విజ్ఞానమును ప్రపంచానికి చాటి చెప్పనిచో .... ఇప్పుడైన తమ జీవిత సుస్థిరత కొరకు కొంతైన ప్రయత్నించ వలెను...... ఎందుకనగా వారి జీవితం మరియు ఇస్లాం ప్రచారం రెండు ఒకదానితో మరొకటి ముడి పడి ఉన్నది."**

---

**మరల సర్ వోన్ ఓ మిల్లర్ ఇలా అన్నారు: "భారతదేశ సమస్యలను పరిష్కరించడానికి అహ్మదీయ సమాజం యొక్క ఇమామ్ ప్రతిపాదనలను కలిగి ఉన్న ఈ చిన్న పుస్తకాన్ని పంపినందుకు నేను మీకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను.**

---

**తఫ్సీర్-ఎ-కబీర్ మొదట 10 సంపుటాలుగా ఉండెను. ఇప్పుడు హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి యొక్క అదనపు గమనికలతో జోడించి మరియు విషయాలను మరింత వివరంగా వివరించే 15 సంపుటాలుగా ప్రచురించబడింది. ఇంకా, మరిన్ని గమనికల ఆధారంగా అదనపు అధ్యాయాలపై వ్యాఖ్యానం పొందబడింది మరియు అవి సమీక్షలో ఉన్నాయి. ఇవి ప్రచురించబడిన తర్వాత, ఇది 30 సంపుటాలకు విస్తరించే అవకాశం ఉంది ఎందుకంటే ఇది 30,000 పేజీలను కలిగి ఉంటుంది.**

---

**ఈ గొప్ప విజ్ఞానం యొక్క భాండాగారాన్ని చదవడానికి మనం ప్రయత్నించాలి. దీనిలోని అనేక అంశాలు నేటి పరిస్థితులకు చాలా సందర్భోచితంగా ఉంటాయి మరియు మనం దాని నుండి అపారమైన ప్రయోజనాన్ని పొందవచ్చు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మనకు అలా చేయగల సామర్థ్యాన్ని ప్రసాదించుగాకా!.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 21 ఫిబ్రవరి 2025, ( 21 తబ్లీఘ్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ۔

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّينَ ۔

నిన్న ఫిబ్రవరి 20వ తేది. ఈ రోజును జమాఅత్ సభ్యులు ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి దినోత్సవంగా ప్రత్యేకముగా గుర్తుంచుకుంటారు. ఈ రోజును పురస్కరించుకోని ఆ రోజు లేదా ఒకటి, రెండు రోజులు ముందు, వెనక జమాఅత్ సభ్యులు భవిష్యవాణి సభలను నిర్వహించుకుంటారు. ఇది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక సుదీర్ఘమైన భవిష్యవాణి. ఇందులో ఒక కుమారుడి జననం గూర్చి, అతని విశిష్టతలను గూర్చి ప్రస్తావించడం జరిగింది. 20 ఫిబ్రవరి 1886లో దీనిని ప్రకటన రూపంలో ప్రచురించడం జరిగింది. ఈ భవిష్యవాణిలో కుమారుడి విశిష్టతలను గూర్చి దైవవాణి పదాల ఒక భాగం "అతడు గొప్ప మేధావి, వివేక వంతుడు. " అని గలదు. మరల "...... బాహ్యాంతర విద్యల ప్రావీణ్యుడై ఉండును. " అని గలదు.

**(ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 5, పేజి 647)**

అల్లాహ్ తాలా అందుకు అనుగుణముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంకు ఒక కుమారుడిని అనుగ్రహించాడు. అతడు పై విశిష్టతలను కల్గియున్నాడు. అతని పేరు హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్. కాని ముస్లేహ్ మౌవూద్ పేరుతో పిలుచుకోవడం జరుగుతుంది. జమాఅత్ చరిత్ర పట్ల అవగాహన ఉన్నటు వంటి పిల్లలలు కూడ ఈ భవిష్యవాణిని గూర్చి పూర్తి అవగాహనను కల్గియున్నారు. పెద్దలు ముందు నుండే కల్గియున్నారు. బాలల, నవ యువకుల, అన్ని ఉపశాఖలలో సభలు నిర్వహించడం జరుగుతుంది.

భవిష్యవాణి పదాలలో పేర్కొన్నట్లుగానే అనగా ఆ బాలుడు బాహ్యాంతర విద్యలలో ప్రావీణ్యుడై ఉండును ప్రకారం అల్లాహ్ తాలా స్వయముగా మేథోశక్తిని పెంచాడు, విద్యను అనుగ్రహించాడు. ప్రాపంచిక పరంగ చూసినచో వారు ప్రైమరి వరకే చదివారు. నిజానికి పూర్తికూడ చేయలేదు. స్కూల్‌కు వెళ్ళేవారు కాని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి స్వయముగా పేర్కొన్నట్లుగా పరీక్షలలో ఎన్నడు పాస్ కాలేదు. ప్రాపంచిక విద్యలో చాలా వెనకబడి ఉండేవారు. కాని అల్లాహ్ తాలా వారితో ఎన్నో గొప్ప గొప్ప విజ్ఞాన, ధార్మిక మరియు వ్యవస్థీకరణ పనులను చేయించారు. వారి ముందు గొప్ప గొప్ప విద్యావంతులు కూడ పిల్లలవలే ఉండిపోయారు. నిజానికి పిల్లలుగానే మిగిలిపోయారు. వారి 52 సంవత్సరాల ఖిలాఫత్ కాలం ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం.

వారు రజి ప్రాపంచిక అనేక ఆంశాలపై అసంఖ్యామైన ఉపన్యాసాలు చేశారు. ధార్మిక మరియు ఖుర్‌ఆన్ విజ్ఞానంలో అంతులేని సేవలందించారు. వారు రజి ప్రాపంచిక ఆంశాలపై, దేశ రాజకీయ, అంతర్జాతీయ వ్యవహారలపై కూడ ప్రసంగాలు చేశారు. వ్యాసాలు వ్రాసారు. చారిత్రను ఆధారం చేసుకోని అసాధారమైన ప్రామాణికతతో కూడిన వ్యాసాలు వ్రాసారు, ఉపన్యాసాలు చేశారు. ఆర్థిక వ్యవస్థను గూర్చి, ప్రపంచంలో ఉన్నటు వంటి అనేక రకాల సంస్థలు, సోషలిజం, కమ్యూనిజం, క్యాప్టలిజంలను గూర్చి కూడ చర్చించారు. వీటిపై ఒక ప్రసంగం చేశారు. తరువాత కాలంలో దానిని పుస్తక రూపంలో ప్రచురించడం జరిగింది. ఈ పుస్తకం జమాఅత్ పుస్తకాలలో అందుబాటులో ఉన్నది. చివరికి సైనిక వ్యవహారాలు, సైనిక పటాలములు, సైన్స్ మరియు విజ్ఞాన పరమైన ఆంశాలపై కూడ మానవ మేధస్సు ఆశ్చర్యపోయేవిధముగా విజ్ఞాన విషయాలను తెలియపరిచారు. అనేక ఉపన్యాసాలు వారు రజి అన్యుల ముందు కూడ ఉపన్యసించారు. అన్యులు కూడ వారి రజి అమితమైన పరిజ్ఞానం, అవగాహనలను చూసి ప్రశంసించకుండా ఉండలేక పోయారు. వేలాది పేజిలలో ఆయా ఉపన్యాసాలు, ఆంశాలు నిండియున్నాయి. ఇంత తక్కువ సమయంలో వాటిని గూర్చి వివరముగా చెప్పడం అసాధ్యం. నిజం చెప్పాలంటే వాటిని పరిచయం చేయడం కూడ అసాధ్యం. నమూన కొరకు నేను ఇక్కడ కొన్ని ఉదాహరణలనఉ మీ ముందు ప్రస్తావించుతాను. అవి కేవలం పరిచయం మాత్రమే.

" ఇస్లాం యొక్క ఆర్థిక వ్యవస్థ " " నూతన వ్యవస్థ " " ఇస్లాంలో విభేదాల ఆరాంభం " అనే శీర్షకలతో గల వ్యాసాలు జమాఅత్‌లో చాలా ప్రాచుర్యం పొందినవి. ఇవియే కాకుండా ఇతర ఆంశాలు కూడ ఉన్నాయి. సాధారణముగా ప్రజల ముందుకు అవి రాలేదు. కావున వాటిని పరిచయం చేస్తాను.

వారు రజి టర్కీ భవిష్యత్తు మరియు ముసల్మానుల బాధ్యతలు అనే శీర్షికతో ఒక సలహాను ఇచ్చారు. ఈ ఆంశంపై చర్చించారు. ఇది 1919నాటి విషయం. అనగా వారి ఖిలాఫత్ యొక్క ప్రారంభ కాలం. ఆ ఆంశం యొక్క సారంంశం లేదా పరిచయం ఏమిటనగా, ముస్లిం సమాజాన్ని ఐక్యముగా నిలబెట్టడం కోసం అన్ని సందర్భాల నుండి పూర్తి స్థాయిలో ప్రయోజనాలను పొందుతూ హుజూర్ రజి గారు టర్కీ ప్రభుత్వం ఆపదలో ఉన్నప్పుడు ఎంతో వివేక వంతమైన మార్గదర్శకమును తెలియజేస్తూ 18 సెప్టెంబర్ 1919న ఒక పుస్తకాన్ని రచించారు. విభిన్న ఆలోచనలు కల్గినటు వంటి ముసల్మానులను ఐక్యం చేయడం కోసం, ఏకం చేయడం కోసం వారు రజి ఈ మార్గదర్శకమైన సూత్రాలను తెలియజేశారు. " నా దృష్టిలో ఈ జల్సా యొక్క ఉద్దేశం " అక్కడ టర్కీ ప్రభుత్వం పక్షమున ఒక సభను నిర్వహించనున్నారు. " ఒక ఇస్లామీయ పేరుతో పిలువబడే ప్రభుత్వాన్ని......... రద్దు చేయడం లేదా దేశాలుగా ప్రతిపాధించడం వంటివి ఎలా ఉంటాయనగా, ముసల్మానులుగా పిలువబడే ప్రతి వర్గీయులు వీటిని అయిష్ట పడుతారు. ఇలాంటి ఆలోచనలు వారిని చాలా బాధిస్తాయి. "

మరల వారు రజి ఇలా తెలిపారు. టర్కీ ప్రభుత్వం మరియు ఇస్లామీయ కేంద్రమైన హిజాజ్‌ను గూర్చి నా అభిప్రాయం ఇలా ఉన్నది. వారు రజి ఇలా వ్రాసారు. " అరబ్‌ల జాతి పౌరుషం పెరిగిపోతుంది. దాని పౌరుషం వలన నరనరాలు తెగిపోతున్నాయి. .........1300ల సంవత్సరాల తరువాత ఇప్పుడు వారు తమ నాలుగు గోడలకు తామే అధికారులైనారు. తమ ఉత్తమమైన వ్యవస్థీకరణ, న్యాయం, ధర్మం వలన వారు తమ అధికారాన్ని నిరూపించుకుంటున్నారు. దీని విషయంలో ఎలాంటి నూతన ప్రణాళిక విజయం సాధించదు, ఏ వివేక వంతుడు కూడ దీనిని అంగీకరించడు. "

టర్కీ ప్రభుత్వ ప్రయోజనం కోసం వారు రజి ఒక సలహాను కూడ ఇచ్చారు.

అదేమనగా “ కేవలం సభలు, ఉపన్యాసాల వలన, ధనమును ప్రోగు చేసి, ప్రకటనలు, పాంప్లేట్స్‌ను పంచిపెట్టడం వలన అనుకున్నది సాధించలేము........ నిజానికి ఒక నిరంతర కృషి వలన, అది కూడ ప్రపంచంలో ఉన్నటు వంటి అన్ని దేశాలలో ఈ ప్రయత్నాలను కోనసాగించడం వలన (సాధించగలము). ఇది విజ్ఞాన కాలం.” వారు రజి ఇలా తెలిపారు. “ ఇది విజ్ఞాన కాలం. ప్రజలు ప్రతి విషయానికి ఆధారాలు చూపమని కోరుతారు.... కావున ఇలాంటి కష్టమైన పనిని పూర్తి చేయడం కోసం క్రమబద్ధమైన ఒక వ్యవస్థ ఉండాలి........అప్రయోజనకర కార్యాచరణ విజ్ఞత అనబడదు. ”

ఈ విషయాన్నే నేటి ముసల్మానులు ఆలోచించాలి. ఇది ఆనాటి కాలంలో కేవలం టర్కీ ప్రభుత్వానికి చెందినది. కాని నేడు గతంలో కంటే ఎక్కువగా ముస్లిం దేశాలు, గల్ఫ్ దేశాలు ఇటు వైపు తప్పకుండా శ్రద్ధను కనబర్చవలసి ఉంది. అంతేగాని కేవలం నినాదాలు చేయడం వలన, సమావేశాలు నిర్వహించడం వలన సాధించలేము. ఆచరణాత్మకమైన కార్యాచరణకు శ్రీకారం చుట్టాల్సిందే.

టర్కీలు లేదా ఇస్లాంకు వ్యతిరేకముగా ఈర్ష్యను, అసూయను కల్పించడానికి గల కారణంను తెలియజేస్తూ వారు రజి ఇలా తెలిపారు. “ పూర్వీకుల నుండి వారి మనస్సులో ” అనగా ఇస్లాం వ్యతిరేకుల మనస్సులో “ ఇస్లాం పట్ల ఎన్నో అపవాదులను నాటడం జరిగింది. ఫలితముగా వారు ఇస్లాంను ఒక సాధారణమైన ధర్మంగా కూడ భావించుటకు సిద్ధముగా లేరు. పైగా వారు ఇస్లాం బోధనలను మానవులలోని మానవత్వంను దూరం చేసి పశువులుగా అది కూడ అడవి పశువులుగా మార్చునట్టి బోధనలుగా భావిస్తున్నారు......ఇస్లాం కాకుండా మరే ఇతర ధర్మానికి వారు భయపడరు. .....వాటిని కేవలం తిరస్కరించబడిన ధర్మాలుగా భావిస్తారు, కాని ఇస్లాం పేరు వింటేనే వారు వణికిపోతున్నారు.” అనగా ఇస్లాం వ్యతిరేకులు “ అందుకే దాని అభివృద్ధిని సాంప్రదాయ, విశాల దృక్పథ భావాలకు అడ్డుగా భావించడమే కాకుండా మానవ జాతికి కూడ అది ప్రమాదం అన్నట్లుగా నమ్ముతున్నారు.

నేటి రోజులలో గతంలో కంటే ఎక్కువగా దీనిని ప్రచారం చేస్తున్నారు. అన్ని చోట్ల, అన్ని దేశాలలో ఉన్నటు వంటి సంస్థలు, ఇతరలు ఇస్లాంకు వ్యతిరేకముగా అనేక ఉధ్యమాలను చేపట్టుతున్నారు. ముసల్మానులకు వ్యతిరేకముగా కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. ఈ పరిస్థితుల మార్పు కొరకు ఈ సూచనను ఇచ్చారు.

“ ముసల్మానులు తమ తప్పుల నుండి ప్రాయశ్చిత్తం చేసుకోని అల్లాహ్ తాలా వైపు ఆసక్తిని చూపవలెను. ముందుగా స్వయముగా ఇస్లాంను అర్థం చేసుకోవాలి. దాని వాస్తవికతను తెలుసుకోవాలి. ఇతరులకు తెలియ జేయాలి. తద్వారా నేటి కాలంలో ముసల్మానులపై పడుతున్న కష్టాలు, ఇబ్బందులు దూరమైతాయి. .... ఒకవేళ ధర్మం కొరకు వారు ప్రచారం చేయకున్నచో, ఒకవేళ అల్లాహ్ తాలా ఆదేశానుసారం వారు ఈ అసాధారణమైన విజ్ఞానమును ప్రపంచానికి చాటి చెప్పనిచో ” నిజానికి ఇదే జరిగింది కదా!. వారు ఎప్పుడు ఇస్లాంను గూర్చి ప్రచారం చేశారు. “ ఇప్పుడైన తమ జీవిత సుస్థిరత కొరకు కొంతైన ప్రయత్నించవలెను. ” ప్రాణాలతో ఉండాలనుకున్నచో ఇందుకోసం కృషి చేయాలి. “ ఎందుకనగా వారి జీవితం మరియు ఇస్లాం ప్రచారం రెండు ఒకదానితో మరొకటి ముడి పడి ఉన్నది.” **(తుర్కీ యొక్క భవిష్యత్తు, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 4, పేజి 16-18)**

కావున ఈ సూత్రమునే నేడు కూడ ముసల్మానులు అలవర్చుకోవలసియున్నది. లేనిచో ఇస్లాం వ్యతిరేక ప్రజలు ముస్లిం దేశాల మనుగడును దెబ్బ తీస్తూ వస్తుంది. దెబ్బ తీస్తుంది కూడ.

ఆల్ ముస్లిం పార్టీజ్ కాన్ఫేరెన్స్ అనే మరొక సందర్భము దొరికింది. అప్పుడు కూడ హుజూర్ (రజి) “ఆల్ ముస్లిం పార్టీజ్ కాన్ఫేరెన్స్ యొక్క కార్యాక్రమాలపై ఒక చూపు ” అనే శీర్షికతో మార్గదర్శకం చేశారు. ఈ కర పత్రికను హుజూర్ గారు ఆల్ ఇండియా ముస్లిం పార్టీజ్ కాన్ఫేరెన్స్ సభలో వినిపించడం కోసం 13 జులై 1925లో రచించారు. అహ్మదియ్య ముస్లిం జామఅత్ ఇమాం స్వయముగా ఈ కాన్ఫేరెన్స్‌లో పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేయాలని కార్యక్రమ కార్యనిర్వాహక సంఘం ఆకాంక్షను తెలియజేసింది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా వ్రాసారు. నేను స్వయముగా ఆ సభలో పాల్గొనలేక పోతున్నాను. కాని నా ప్రతినిధి ద్వారా నా అభిప్రాయాలను తెలియజేస్తాను. ఈ కర పత్రికలో హుజూర్ అన్వర్ ముందుగా ఇస్లాం యొక్క ధార్మిక మరియు రాజకీయ పరిచయాన్ని చేశారు. ఆపై ఇలా తెలిపారు. ఇస్లాంకు ఒక ధార్మిక పరిచయం ఉన్నది. దానిని ఎవరైన ఏ విధముగానైన పరిచయం చేసే హక్కును కల్గియున్నారు. రెండవది ఇస్లాం యొక్క రాజకీయ పరిచయం. రాజకీయ పరంగా ముసల్మానులు ఎవరు?. దీని సమాధానం ముసల్మానుల పాలనను ప్రత్యక్షముగా, పరోక్షముగా చూసినటు వంటి హైందవులు, క్రైస్తవులు, సిక్కులు మాత్రమే ఇవ్వగలరు. ఎందుకనగా ఒక జమాఅత్‌ను అనుసరించు వారు తమను తాము ముస్లిం అని ప్రకటించుకున్నప్పుడు, భావించినప్పుడు, వారిని ఇతర ముస్లిం వర్గీయులు ముస్లిమేతరులుగా భావించినప్పటికి , రాజకీయ పరంగా హైందవులు, సిక్కులు వారితో వ్యవహరించునప్పుడు కూడ అదే విధముగా వ్యవహరిస్తారు. వారు ఏ విధానాన్ని ఒక జాతి పట్ల అనుసరించెదరో, అదే విధానాన్ని ఇతర జాతుల పట్ల కూడ అనుసరించెదరు. అన్ని వర్గాల వారిని వారు ముసల్మానులుగా భావించే చర్యలు తీసుకుంటారు. కావున రాజకీయ పరంగా వారి ప్రయోజనాలు ఒకటే అయినప్పుడు, ముసల్మానులు ఈ కోణంను అర్థం చేసుకోనిచో ఇతరులు ఒక్కొక్కరిని విడదీసి నాశనం చేస్తారు. ఇలాంటి వారికి మెలుకువ ఎప్పుడు వస్తుందనగా, ఎలాంటి ప్రయోజనం చేకూర్చుకోలేని పరిస్థితిలో మెలుకువ వస్తుంది. అందుకే హుజూర్ రజి అన్ని ముస్లిం వర్గీయుల ముందు ఈ విలువైన సూత్రాలను తెలియజేశారు. అనగా రాజకీయ పరమైన వ్యవహారాలలో ముసల్మానులందరు ఐక్యముగా, కలిసి కట్టుగా పోరాడాలి. ఎందుకనగా రాజకీయ పరంగా ఒకవేళ మీరు ఏ వర్గాన్నైన వేరు చేసినచో వారు ఇతర వర్గాల వైపు చూడరని మీరెలా చెప్పగలరు.


ఆ తరువాత ఇస్లాం అభివృద్ధి మరియు వ్యాప్తిని గూర్చి, దాని రాజకీయ సుస్థిరత కోసం కొన్ని సూచనలు చేశారు. ఇస్లాం సుస్థిరత కోసం భారత దేశం మొత్తం ఇస్లాంను వ్యాప్తి చేయుటకు ప్రచార వ్యవస్థను తప్పకుండా ఏర్పాటు చేయాలి. ప్రచార సంస్థలలో పరస్పరం ఐక్యతను కల్పించుటకు ఒక మార్గమును రూపొందించాలి. ఎందుకనగా ఇస్లాం జీవనం ప్రచారంపైనే ఆధారపడి ఉన్నది. ఇందుకోసం ఒక సంపూర్ణమైన వ్యవస్థను తప్పకుండా ప్రారంభించవలెను. (ఇప్పుడు దాని ఆచరణ పరిధి ప్రపంచ వ్యాప్తముగా విస్తరించి ఉండాలి) అంతేగాకుండా ముసల్మానులు విద్యా మరియు వ్యాపార రంగాలలో రాణించుటకు ప్రత్యేకమైన శాఖలను ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి శాఖకు ఒక గమ్యం ఉండాలి. ప్రతి సంవత్సరం ఆ గమ్యానికి ఎంత స్థాయికి చేరుకున్నదో తెలియజేస్తుండాలి. నేడు ఇది ఇస్లామీయ ప్రభుత్వాల పని. ముసల్మానులను ఇతర జాతుల చెడు ప్రభావాల నుండి ఎలా బయటికి తీసుకరావాలి, ఏయే రంగాలలో ప్రావీణ్యత కల్గిన ముసల్మానుల సంఖ్య తక్కువగా ఉన్నది అనే అంశాలను పర్యవేక్షించుటకు వెంటనే ఒక కమిటిని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నది. ఆ తరువాత ఆ కమిటి ఆయా లోటుపాటులను దూరం చేయుటకు ప్రయత్నించాలి. అదే విధముగా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇస్లామీయ బ్యాంక్ వ్యవస్థ ఆవశ్యకతను గూర్చికూడ తెలియజేశారు. ఈ క్రమంలో ఇలా తెలిపారు. ఒకవేళ వడ్డి రహిత రూపంలో బ్యాంకింగ్ నడిపినచో మా జమాఅత్ కూడ ఇందులో భాగస్వామ్యం అవుటకు సిద్ధముగా ఉంది. అదే విధముగా హుజూర్ (రజి ) గారు బైతుల్ మాల్ మరియు ముస్లిం చైర్మన్ ఆఫ్ కామర్స్ వంటి సంస్థల స్థాపన గూర్చి కూడ సలహాలు ఇచ్చారు. అంతేగాకుండా ముస్లిమేతర ప్రభుత్వాలు ఉన్న చోట న్యాయపరమైన కేసులే కాకుండా, ముసల్మానులకు చెందిన ఇతర తగాదల కోసం కోర్టుల వద్దకు వెళ్ళకుండా పరస్పరం కలిసి మెలసి తీర్మాణం చేసుకోవడం కోసం పంచాయితి వ్యవస్థను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నదని తెలిపారు.

మరల వారు రజి ఇలా తెలిపారు. శాంతియుత వాతవరణం కోసం ఒక మతం వారు ఇతరుల మతాచారాలలో జోక్యం చేసుకోకుండా ఉండడం కూడ చాలా అవసరమని తెలిపారు. విశాల దృక్పథంతో ఇతర మతస్థులను వారి ఆచార వ్యవహారల మేరకు నడుచుకునే వెసులుబాటు ఉండాలి. ఇతరులు కూడ తమ తమ సిద్ధాంతం మేరకు నడుచుకోవాలి. హుజూర్ గారు వ్యాపారం, వృత్తి పనులను గూర్చి ఇలా తెలిపారు. వ్యాపార రంగంలో ముసల్మానులు అందరి కంటే ఎక్కువగా నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారు. వ్యాపార పరంగా చూసినచో వారు హైందవుల బానిసలుగా మారిపోయారు. నాటి కాలంలో ఉన్నారు. ఇప్పుడు కూడ అలాగే కనిపిస్తున్నారు. మనం ప్రపంచంలో ఉన్న గొప్ప గొప్ప సంపన్నులకు, వ్యాపారాలు చేస్తున్న అనేక మతాలకు చెందిన వారికి, వారు యూదులైనను, క్రైస్తవులైనను వారికి బానిసలుగా ఉన్నాము. నేటి పరిస్థితులు ఇలాగే ఉన్నాయి. నేడు ఈ విషయంలో ప్రపంచిక ప్రభుత్వాలకు, వ్యాపారులకు మనం బానిసలవుతున్నాము. ఈ విషయాన్ని నేను ముందే చెప్పాను. ఇటువైపు ముస్లిం ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధను కనబర్చిన అవసరం ఉన్నది.

వ్యాపారాలలో, వృత్తి పనులలో ముసల్మానుల అభివృద్ధి కొరకు చాలా ప్రత్యేక శ్రద్ధను చూపించవలసిన అవసరం ఉన్నది.

చివరిలో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ముసల్మానులలో ఉన్నటు వంటి పరస్పరం వైశమ్యాలను దూరం చేసి, పరస్పరం ఐక్యమత్యంగా ఉండవలసిన ప్రాధాన్యతను గూర్చి ఇలా తెలిపారు. నేను మరల ఈ విషయం వైపు శ్రద్ధను కల్పిస్తూ నేను నా వ్యాసాన్ని ముగిస్తున్నాను. అదేమనగా ఒకవేళ ఈ విషయాన్ని

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

బాగా అర్థం చేసుకోనిచో మన ప్రయత్నాలన్ని, ప్రణాళికలన్నియు వృధా అయిపోతాయి. ముసల్మానులు ఒకరు మరొకరిని కాఫిర్లుగా పిలుచుకుంటారని అన్య మతస్తులు అనుకుంటున్నారు. ఒకరి చేటు మరొకరికి కూడ నష్టాన్నే కల్గిస్తుంది. కావున రాజకీయ విషయంలో మనకు ధార్మిక ఫత్వాలను ప్రక్కన పెట్టవలసి ఉంటుంది. ఎందుకనగా వారు వారి వ్యవహార పరిది నుండి బహిష్కరించబడిన వారు. మీరు మీ రాజకీయ ప్రయోజనాల కోసం ఇలాంటి వారితో అనగా మీరు ముస్లింలుగా భావించని వారితో కలిసి పని చేయకూడదని ఇస్లాం ఎక్కడ చెప్పలేదు. నిజానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారే అన్యారాధులతో పోరాడుటకు యూదులతో శాంతియుత ఒప్పందం కుదుర్చుకున్నచో, ముసల్మానులుగా పిలువబడే వర్గాలు ఇస్లామీయ రాజకీయ అభివృద్ధి కోసం, నిజం చెప్పాలంటే రాజకీయ సురక్షణ కోసం కలిసి పని చేయడంలో ఎలాంటి అడ్డంకి ఉండకూడదు. ఒకవేళ మనం ఈ సందర్భములో ఐక్యము కానిచో, అప్పుడు నిశ్చయముగా మన మధ్య ఉన్నటు వంటి ఈ విభేదాలు ఇస్లాం కోసం కాకుండా మన వ్యక్తిగత ప్రయోజనాల కోసమే, తమ స్వార్థ ప్రయోజనాల కోసమే అని నిరూపించబడుతాయి. అల్లాహ్ తాలా మనలను ఇట్టి దౌర్భాగ్యం నుండి కాపాడును గాకా!. **(ఆల్ ముస్లిం పార్టీజ్ కాన్ఫేరెన్స్ ప్రోగ్రాం పర్ ఏక్ నజర్ , అన్వారుల్ ఉలూమ్, సంపుటి 9, పేజి 8-10)**

పాకిస్తాన్ మరియు ఇతర ముస్లిం దేశాలలో పరిస్థితులు ఇలాగే ఉన్నాయి. ప్రత్యేకించి అహ్మదీయులను వారు కాఫిర్లుగానే భావిస్తుంటారు. నిజానికి చూసినచో ప్రతి వర్గం మరొక వర్గాన్ని కాఫిర్లుగానే పిలుస్తుంటారు. ఈ కారణం వలనే ముస్లిమేతర ప్రపంచంపై ఒక చెడు ప్రభావం పడుతుంది. ముసల్మానులకు వారు నష్టాన్ని చేకూర్చుతున్నారు. ఈ వాస్తవాన్ని నేడు ముస్లిం ప్రభుత్వాలు, ముసల్మానులు అర్థం చేసుకోవాలి.

భారతదేశ పరిస్థితులను గూర్చి, ఆ నాడు భారతదేశం మరియు పాకిస్తాన్‌లు ఒకటిగా ఉన్నప్పుడు ఒక రౌండ్ టేబుల్ కాన్ఫేరెన్స్ నిర్వహించడం జరిగింది. అందులో ముసల్మానుల ప్రాతినిధ్యంను గూర్చి చర్చ మొదలైంది. బ్రిటీష్ ప్రభుత్వం భారతదేశ స్వతంత్ర్యం సమీక్ష కోసం ఒక కమీషన్ను ఏర్పాటు చేసింది. ప్రజలు స్వతంత్ర్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ప్రజలకు ఏ స్థాయి మేరకు అధికారాలు ఇవ్వవచ్చును అని ఈ కమిషన్ ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి సమీక్ష నిర్వహించ వలసి ఉంటుంది. ఈ కమీషన్‌కు మొదటి అధ్యక్షుడిగా ఒక ఆంగ్లేయ బారిస్టర్ నియమించబడ్డాడు. ఆ బారిస్టర్ పేరు సర్జాన్ సాయిమెన్ . **(ముసల్మానానే హింద్ కే ఇమ్తిహాన్ క వక్త్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 10, పేజి 2-3)**

మొత్తానికి ఆయా కమిషన్ మరియు దాని తీర్మాణలపై అనే సందర్భాలలో చర్చలు జరుగుతూ ఉండేవి. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి అనేక సందర్భాలలో మార్గదర్శకాలను సూచిస్తూ తమ విశృత ఆలోచనలను వినిపించేవారు. ముసల్మానులకు మార్గదర్శకాలు కూడ చేశారు. ఈ క్రమంలోనే మరొక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. దాని వివరణలు మన చారిత్రక గ్రంథాలలో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి ఆధారముగా లభిస్తాయి. " బ్రిటిష్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాయిమన్ కమిషన్ నివేధిక భారత దేశ ప్రజల నమ్మకాలకు అనుగుణముగా లేనందున అట్టి నివేధికను తిరస్కరించారు. ఆ పరిస్థితులలో ప్రభుత్వం వైపు నుండి ఒక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించబడును అని ప్రకటించడం జరిగింది. " దాని వివరాలు ఈ విధముగా ఉన్నాయి. " తద్వార బ్రిటీష్ మరియు భారతదేశ ప్రతినిధులు ఒక చోట సమావేశమై భారతదేశ రాజకీయ అభ్యున్నతి కోసం చర్చలు, ఆలోచనలు చేయగలరు. ఆ సమయంలో హుజూర్ రజి ముసల్మానులకు మార్గదర్శకం చేయడం కోసం వెంటనే ఈ వ్యాసాన్ని వ్రాసారు. అందులో ఇలా తెలిపారు. వారికి ఈ విధముగా హితోపదేశం చేశారు. వారు (ముసల్మానులు) పరస్పరం విభేదాలను, వర్గపోరులను విడిచిపెట్టాలి. జాతి ప్రయోజనాల కోసం ఐక్యమత్యముగా, కలిసి కట్టుగా పని చేయాలి. కేవలం ఈ విధానం వలనే వ్యతిరేక జాతులను ఎదుర్కొంటూ తమ హక్కులను సాధించుకోవడం లో విజయాన్ని సాధించవచ్చును.

ముస్లిం సమాజ హక్కును నెరవేర్చునట్టి ప్రతినిధులు ఈ కాన్ఫేరెన్స్‌కు వెళుటకు ప్రయత్నించినచో బాగుంటుంది. హుజూర్ రజి ఈ సందర్భమున ప్రభుత్వానికి కూడ " ప్రభుత్వం రాజకీయ వర్గీయుల సలహాల మేరకు ప్రతినిధులను ఎన్నుకున్నచో బాగుటుంది. తద్వారా కాన్ఫేరెన్స్ నిర్ణయాలను ప్రజలు కూడ సంతోషంగా ఆమోధిస్తారు అని సలహా ఇచ్చారు.

ముసల్మానుల హక్కులను కాపాడుటను గూర్చి హుజూర్ ఇలా తెలిపారు. " నా దృష్టిలో ఆల్ ముస్లిం పార్టీజ్ కాన్ఫేరెన్స్ కొరకు ఇదే పని చేసే సరైన సమయం. కేవలం ముసల్మానుల డిమాండ్ ఇది అని ఒక కర పత్రికను ముద్రించినంత మాత్రమున పని కాదు. ఒకవేళ ఈ డిమాండ్స్‌ను పట్టించుకోని వ్యక్తులు ఒకవేళ రౌండ్‌టేబుల్ కాన్ఫేరెన్స్‌కు వెళ్ళినట్లయితే ఆల్ ముస్లిం పార్టీజ్ కాన్ఫేరెన్స్ చేసిన నిర్ణయాలకు ఎలాంటి విలువ దక్కదు. కావున ఈ సమయంలోనే ముసల్మానులు ఒకవైపు తప్పుడు ఎన్నికల జరిగినచో వెలువడు దుష్ప్రభావాలను గూర్చి ప్రభుత్వానికి తెలియజేయాలి. మరోవైపు ముసల్మానుల ప్రతినిధులను, ముసల్మానులు ఎన్నుకున్న నాయకులు మరియు వారి ప్రముఖ రాజకీయ పార్టీల సభ్యుల ద్వారా ఎన్నుకున్నేంత వరకు మౌనంగా ఉండకూడదని, లేనిచో చోటు చేసుకునే పరిణామాలను గూర్చి ప్రజలకు తెలియజేస్తూ ఉండాలి. " **(గోల్ మేజ్ కాన్ఫేరెన్స్ అవుర్ ముసల్మానోఁ కి నుమాయిందగి, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 11, పేజి 13-14)** ఆనాటి కాలపు పరిస్థితుల దృష్ట్యా ఈ సలహాను చాలా ప్రాంతాలలో ఎంతో బలంగా ఆమోదించడం జరిగింది.

మరల భారతదేశంలో ఆనాటి రాజకీయ పరిస్థితుల దృష్ట్యా నెలకొన్న సమస్యలకు తగిన పరిష్కారములను చూపుతూ వారు రజి ఇలా వ్యాసాలు వ్రాసారు. ఆ క్రమంలో వారు ఆ వ్యాసంలో ఆనాటి సమస్యలకు పరిష్కారములను తెలిపారు. " సాయిమన్ కమిషన్ నివేధిక ప్రచురించబడిన కొన్ని రోజుల తరువాత " ఆ నివేధకు నుగూర్చి కూడ ప్రస్తావించడం జరిగింది. "బ్రిటీష్ ప్రభుత్వం లండన్‌లో రౌండ్ టేబుల్ కాన్ఫేరెన్స్‌ను ఏర్పాటు చేయాలను నిశ్చయించుకున్నది. " ముందుగా తెల్పినట్లుగా,. " తద్వార భారతదేశంలోని రాజకీయ పరిణామాల హెచ్చుతగ్గులను అధ్యాయణం చేస్తూ భవిష్యత్తును గూర్చి కార్యాచరణను రూపొందించవచ్చునని భావించారు. నిజానికి సాయిమన్ కమిషన్ ముసల్మానుల హక్కులను గూర్చి పూర్తి స్థాయిలో పట్టించుకోలేదు కావున హుజూర్ రజికు బాధ కల్గింది. కావున భవిష్యత్తులో కూడ ముసల్మానుల హక్కులు హరించివేయకూడదని ఆకాంక్షించారు. అందుకే హుజూర్ రజి ఆ సందర్భములో సాయిమన్ కమిషన్ నివేధికను చర్చిస్తూ అందులో ఉన్నటు వంటి లోపాలను స్పష్టముగా ప్రజలకు తెలియజేయాలని నిర్ణయించు కున్నారు. అదే విధముగా భవిష్యత్తులో కూడ వివిధ మతస్థులందరు శాంతి, సామరస్యముతో, ప్రేమానురాగాలతో భారత దేశంలో జీవించుటకు తగిన పరిష్కార మార్గాలను చూపాలనుకున్నారు.

ఈ క్రమంలోనే హుజూర్ రజి ఇలా తెలిపారు. " నేను ఒక ధార్మిక వ్యక్తిని అయినందున నాకు దేశ రాజకీయ పట్ల, రాత్రింభవళ్ళు అదే పనిలో ఉన్నటు వంటి వ్యక్తులకు ఉన్నంత అవగాహన లేదు. కాని శాంతి, సామరస్యతలను నెలకొల్పడంలో నాకు అంత కన్న ఎక్కువ బాధ్యత ఉన్నది. మేధావులు ఈ ప్రపంచం నుండి దూరమైనందున, ఈ యుద్ధంలో ఒకపక్షం లేదా రెండు పక్షాల నుండి పాల్గొనే రాజకీయ నాయకుల కంటే బహుశా నేను అనేక అంశాల నిగూఢత వరకు సులువుగా చేరుకోగల్గుతానని భావిస్తున్నాను. మొత్తానికి రౌండ్‌టేబుల్ సమావేశ ప్రకటన కారణంగా నేడు ప్రజలందరి దృష్టి భారతదేశ సమస్య పరిష్కారం వైపే ఉన్నది. " ఆ కాలంలో ఇదొక పెద్ద సమస్య . " కావున రెండు దేశాల నిష్కల్మశమైన నాయకుల ముందు నేను నా అభిప్రాయాలను వినిపించాలను కుంటున్నాను. " హుజూర్ రజి తమ చర్చలో ముసల్మానుల హక్కులు మరియు డిమాండ్‌లపై ఎంతో విపులీకరముగా చర్చించారు. ఆపై వారిలోని సద్భావనను మేల్కొలిపారు. దానితో పాటు హుజూర్ రజి గారు భారతదేశ రాజకీయ సమస్యకు ఎంతో వివేకవంతమైన, సంతృప్తికరమైన పరిష్కారాన్ని చూపారు. ఇంతటి సంక్షిప్త మరియు ప్రయోజనాత్మక చర్చాంశమును ఆంగ్లములో " పంచిపెట్టడం కోసం " వెంటనే ప్రచురించి లండన్‌కు పంపించారు. తద్వారా రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనేవారు దీనిని చదువుకొని దీని నుండి ప్రయోజనం పొందుతారని ఆశించారు. ముసల్మాను ప్రతినిధులకు దీని ద్వారా ప్రయోజనం చేకూరింది. కావున వారు మొదటిసారి ఐక్యమత్యముగా ఎంతో విజయవంతముగా తమ డిమాండ్‌లను కాన్ఫేరెన్స్‌లో వినిపించారు. " ఆ కాలంలో ప్రయోజనం చేకూరింది. "వాటి వలన ఇంగ్లాండ్ మేధావులపై చాలా ప్రభావం పడింది. ఫలితముగా వారు భారత దేశంలో ఉన్నటు వంటి ముసల్మానులకు ప్రత్యేక స్థానమును కల్పించాలని భావిస్తూ, వారి డిమాండ్‌లు సమంజసమైనవిగా, ప్రయోజనకారివిగా స్వీకరించుటకు సిద్ధమై పోయారు.

హుజూర్ గారి ఈ పుస్తకం భారతదేశం మరియు ఇంగ్లాండ్ రెండు దేశాలలో ఆమోదం పొందింది. దానిని ఎంతో ఆసక్తితో చదవడం జరిగింది. ఎంతో మంది రాజకీయ విశ్లేషకులు, పాత్రికేయులు ఎంతో గొప్ప గొప్ప పదాలతో హుజూర్ గారిని ప్రశంసించారు, అభినందించారు. "

**(హిందుస్తాన్‌కే మోజూద సియాసి మసాయిల్ కా హల్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 11, పేజి 18-19)**

తారిఖ్-ఎ-అహ్మదీయత్‌లో అనేక సంఘటనలు నమోదు చేయబడ్డాయి. నేను చెప్పినట్లుగా, ఈ విశ్లేషణ రెండు వర్గాలలోనూ బాగా ఆదరణ పొందింది,

**అహ్‌దీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హార్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671)

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

**అహ్‌దీస్ బోధనలు**

**"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణవేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్)

**దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)***

చాలా శ్రద్ధతో చదవబడింది మరియు నేను దానిపై కొన్ని సమీక్షలను ఉదాహరణలుగా ప్రస్తావించుతాను:

మాజీ గవర్నర్ లార్డ్ మెస్టన్ ఇలా అన్నారు: "అహ్మదీయ కమ్యూనిటీ ఇమామ్ రాసిన అత్యంత ఆసక్తికరమైన రచనను నాకు పంపినందుకు నేను మీకు కృతజ్ఞుడను (అతను పంపినవారికి దీన్ని వ్రాస్తున్నాడు). నేను గతంలో అతని అనేక రచనలను ఆసక్తితో చదివాను. ఈ పుస్తకం చదవడం నాకు ఆనందం మరియు ప్రయోజనాన్ని కలిగిస్తుందని నేను ఆశిస్తున్నాను."

**(తారిఖ్-ఎ-అహ్మదీయత్, వాల్యూమ్. 5, పేజీ. 214)**

పార్లమెంటు సభ్యుడు లెఫ్టినెంట్ కమాండర్ కెన్‌వర్తీ ఇలా అన్నారు: "భారతీయ సమస్య పరిష్కారం కోసం కొన్ని సూచనలు అనే పుస్తకాన్ని మీరు నాకు పంపినందుకు నేను చాలా కృతజ్ఞుడను. నేను దానిని చాలా ఆసక్తితో చదివాను."

**(తారిఖ్-ఎ-అహ్మదీయత్, వాల్యూమ్. 5, పేజీ. 214)**

యుపి ప్రావిన్స్ గవర్నర్ మరియు పంజాబ్ మాజీ గవర్నర్ సర్ మాల్కం హేలీ లండన్ మసీదు ఇమామ్‌కు ఇలా రాశారు: "అహ్మదీయ సమాజం యొక్క ఇమామ్ తరపున మీరు నాకు పంపిన పుస్తకానికి నేను చాలా కృతజ్ఞుడను. అహ్మదీయ సమాజం యొక్క పరిస్థితులతో నాకు బాగా పరిచయం ఉంది మరియు భారతదేశ ముఖ్యమైన సమస్యలను పరిష్కరించడంలో వారు పోషిస్తున్న పాత్రను పూర్తిగా అర్థం చేసుకున్నాను మరియు అభినందిస్తున్నాను. ఈ పుస్తకం నాకు ఉపయోగకరంగా ఉంటుందని నేను విశ్వసిస్తున్నాను మరియు నేను దానిని చాలా ఆసక్తితో చదువుతాను." **(తారిఖ్-ఎ-అహ్మదీయత్, వాల్యూమ్. 5, పేజీ. 215)**

మరల సర్ వోన్ ఓ మిల్లర్ ఇలా అన్నారు: "భారతదేశ సమస్యలను పరిష్కరించడానికి అహ్మదీయ సమాజం యొక్క ఇమామ్ ప్రతిపాదనలను కలిగి ఉన్న ఈ చిన్న పుస్తకాన్ని పంపినందుకు నేను మీకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. సైమన్ కమిషన్ ప్రతిపాదనలపై నా దృష్టికి వచ్చిన ఏకైక వివరణాత్మక విమర్శ ఇది. అభిప్రాయ భేదం అనివార్యమైన నేను వ్యాఖ్యానించను, కానీ అహ్మదీయ సమాజం యొక్క ఇమామ్ గారు తమ మంచి మనస్సుతో సమాజం యొక్క అభిప్రాయాలను నిజాయితీ, హేతుబద్ధత మరియు స్పష్టతతో వ్యక్తం చేసినందున నేను అభినందిస్తున్నాను మరియు వారి పవిత్రత (హజ్రత్) మిర్జా బషీర్-ఉద్-దిన్ ... గారి ఉన్నతమైన ఆలోచన నన్ను చాలా ఆకట్టుకుంది."

**(తారిఖ్-ఎ-అహ్మదీయత్, వాల్యూమ్. 5, పేజీ. 215)**

మరల గౌరవనీయులైన పీటర్సన్, సిఎస్ఐ సి ఐ ఈ ఇలా అన్నారు: "భారతీయ సమస్య పరిష్కారం కోసం కొన్ని సూచనలు అనే పుస్తకాన్ని పంపినందుకు చాలా ధన్యవాదాలు. దాన్ని పూర్తి చేయడానికి నాకు ఇంకా సమయం దొరకలేదు, కానీ కొన్ని రోజుల్లో దాన్ని పూర్తి చేయాలని నేను ఆశిస్తున్నాను. ఇప్పటివరకు నేను చదివిన దాని నుండి, ప్రస్తుత పరిస్థితిని వివరించడానికి ఇది ఖచ్చితంగా ఆసక్తికరమైన మరియు విలువైన ప్రయత్నంగా కనిపిస్తుంది. ముస్లిం దృక్పథం చాలా స్పష్టంగా ప్రదర్శించబడింది. నేను త్వరలో కలవాలని ఆశిస్తున్నాను, " **(తారిఖ్-ఎ-అహ్మదీయత్, వాల్యూమ్. 5, పేజీ. 217)** తనకు పంపిన వారికి అతడు వ్రసాడు.

అలీఘర్‌కు చెందిన డాక్టర్ జియా-ఉద్-దిన్ సాహిబ్ ఇలా అన్నారు: "నేను వారు రాసిన పుస్తకాన్ని చాలా ఆసక్తితో చదివాను. యూరప్‌లో దీని విస్తృత ప్రసరణ ఉండేలా చూసుకోవాలని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను. ప్రతి పార్లమెంటు సభ్యుడు ఖచ్చితంగా ఒక కాపీని అందుకోవాలి మరియు ఇంగ్లాండ్‌లోని ప్రతి వార్తాపత్రిక సంపాదకుడికి ఒక కాపీని పంపాలి. ఈ పుస్తకానికి భారతదేశంలో కంటే ఇంగ్లాండ్‌లో ఎక్కువ ప్రసరణ అవసరం. వారు ఇస్లాంకు ఒక ముఖ్యమైన సేవ చేశారు." **(తారిఖ్-ఎ-అహ్మదీయత్, వాల్యూమ్. 5, పేజీ. 218)**

ఈ అహ్మదీయేతర వర్గాలు ఇస్లాంకు గొప్ప సేవ చేశాయని రాస్తున్నారు, అయితే ఇక్కడ, అహ్మదీయేతర వర్గాలు అహ్మదీలను ముస్లిమేతరులుగా భావిస్తాయి.

సేట్ హాజీ అబ్దుల్లా హరూన్ సాహిబ్, కరాచీ ఎమ్మెల్యే ఇలా అన్నారు: "నా అభిప్రాయం ప్రకారం, భారతదేశంలో రాజకీయాలపై వ్రాయబడిన అన్ని పుస్తకాలలో, భారతీయ సమస్య పరిష్కారానికి కొన్ని సూచనలు ఉత్తమ రచనలలో ఒకటి." **(తారిఖ్-ఎ-అహ్మదీయత్, వాల్యూమ్. 5, పేజీ. 218)**

అల్లామా డాక్టర్ సర్ ముహమ్మద్ ఇక్బాల్ ఇలా వ్రాశాడు, "నేను కొన్ని ఆలోచనాత్మక విశ్లేషణలను చదివాను - ఇది అద్భుతమైనది మరియు సమగ్రమైనది."

**(తారిఖ్-ఎ-అహ్మదీయత్, వాల్యూమ్. 5, పేజీ. 218)**

లాహోర్‌కు చెందిన ఇంకిలాబ్ వార్తాపత్రిక ఇలా రాసింది, "ఈ ఆలోచనాత్మక విశ్లేషణతో, మిర్జా సాహిబ్ ముస్లింలకు గొప్ప సేవ చేశారు. మిర్జా సాహిబ్ పెద్ద ఇస్లామిక్ సంస్థలు చేయవలసిన పనిని చేశారు."

**(తారిఖ్-ఎ-అహ్మదీయత్, వాల్యూమ్. 5, పేజీ. 218)**

| **వర్తమాన ఖలీఫా వాఖ్యములు** | **"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. "**<br>**(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |
|---|---|

**దుఆ ఆశించువారు:** *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

లాహోర్‌కు చెందిన సియాసత్ వార్తాపత్రిక ఇలా రాసింది, "మనం మతపరమైన విభేదాలను పక్కన పెట్టి, మిర్జా బషీర్-ఉద్-దిన్ మహమూద్ అహ్మద్ సాహిబ్ రచన మరియు ప్రచురణ రంగంలో - పరిమాణం మరియు ప్రయోజనం పరంగా - ఏమి సాధించామో పరిశీలిస్తే, అది ప్రతి ఒక్కరి ప్రశంసలకు అర్హమైనది. తన సమాజం సాధారణ ముస్లిం జనాభాతో కలిసి నడవడంలో మరియు అతని నాయకత్వంలో ఈ ప్రయత్నంలో విజయం సాధించడంలో అతను స్థాపించిన రాజకీయ సూత్రాలు ప్రతి న్యాయమైన మనస్సు గల ముస్లిం మరియు భక్తిపరుడైన వ్యక్తి ప్రశంసించకుండా ఉండలేరు." "ఒక తరం మొత్తం ఆయన రాజకీయ అంతర్దృష్టికి సాక్ష్యమివ్వగలదు. నెహ్రూ నివేదికకు ప్రతిస్పందనగా ముస్లింలను సమీకరించడంలో, సైమన్ కమిషన్ ముందు ఇస్లామిక్ దృక్పథాన్ని ప్రదర్శించడంలో, సమకాలీన సమస్యలపై ఇస్లామిక్ దృక్పథం నుండి వాస్తవ ఆధారిత ప్రసంగాన్ని కలిగి ఉండటంలో మరియు ముస్లింల హక్కులకు అనుకూలంగా వాదనలతో నిండిన పుస్తకాలను ప్రచురించడంలో ఆయన ప్రశంసనీయమైన కృషి చేశారు. చర్చలో ఉన్న పుస్తకం ఆంగ్ల భాషలో వ్రాయబడిన సైమన్ నివేదికపై ఆయన చేసిన విమర్శనాత్మక విశ్లేషణ. దానిని చదివిన తర్వాత, ఆయన జ్ఞానం యొక్క విస్తృతిని నిర్ధారించగలరు. ఆయన వ్యక్తీకరణ శైలి అర్థం చేసుకోవడం సులభం, నమ్మదగినది మరియు ఆయన మాటలు స్పష్టంగా ఉన్నాయి." **(తారిఖ్-ఎ-అహ్మదీయత్, వాల్యూమ్. 5, పేజీ. 218)** ఇవి కొన్ని సమీక్షలు.

మరల వారు రజి ప్రపంచంలోని ప్రస్తుత అశాంతికి ఇస్లాం పరిష్కారాల గురించి కూడా రాశారు మరియు వారు రజి ప్రపంచ శాంతిపై ప్రసంగాలు చేశారు. నేను వీటిని సంగ్రహంగా ప్రస్తావిస్తాను: ప్రపంచ శాంతిని దృష్టిలో ఉంచుకుని, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి 1946 అక్టోబర్ 9న సాయంత్రం 5:30 గంటలకు ఢిల్లీలోని ఆర్ట్ పార్క్ రోడ్‌లోని పెద్ద ప్రాంగణంలో ఒక జ్ఞానోదయ ప్రసంగం చేశారు. ఈ ప్రసంగాన్ని వినడానికి వందలాది మంది అహ్మదీలు కాని మరియు ముస్లిమేతర ప్రముఖులు హాజరయ్యారు. వారు హుజూర్ రజి ప్రసంగాన్ని శ్రద్ధగా మరియు ప్రశాంతంగా విన్నారు. ఇది మొదటిసారిగా 1961 ఏప్రిల్ 15న అల్ ఫజల్‌లో ప్రచురించబడింది. తేజ్ ఢిల్లీ వార్తాపత్రిక తన 14 అక్టోబర్ 1946 ఎడిషన్‌లో ప్రసంగం గురించి ఈ క్రింది గమనికను రాసింది:

"అహ్మదీయుల నాయకుడు హజ్రత్ మిర్జా బషీర్-ఉద్-దిన్ మహమూద్ అహ్మద్ తన ప్రసంగంలో శాంతి మరియు ప్రశాంతత అనే అంశం మానవ నాగరికత వలే పురాతనమైనదని పేర్కొన్నారు. ఎందుకంటే అది మానవ స్వభావంతో లోతుగా అనుసంధానించబడి ఉందని పేర్కొన్నారు. దానిని స్థాపించాలంటే, శత్రుత్వం మరియు ద్వేషాన్ని తొలగించాలి. ఈ విషయం రాజకీయం కాదు, నైతికతకు సంబంధించినది. మనం దేవుని శక్తిని తెలుసుకుని, సంపద మరియు దురాశ పట్ల ప్రేమను వదిలివేస్తే, ద్వేషం మరియు దురాశ స్థానంలో, మనం సోదరభావం మరియు ప్రేమ భావాలను స్థాపించగలము. ఇతరుల మనోభావాలను గౌరవించడం మరియు మనలో సహనాన్ని పెంపొందించుకోవడం నేర్చుకున్నచో మతపరమైన ప్రపంచంలో వివాదాలను అంతం చేయవచ్చు. మతపరమైన విషయాలకు సహనం అవసరమైనట్లే, ఈ ప్రాపంచిక విషయాలలో కూడా ఈ సహనం ఉనికిలో ఉండటం కూడా అవసరం. " ముస్లింలు మరియు హిందువుల కాలంలో మరియు క్రైస్తవులతో కూడా ఇది ఒక సమస్యగా ఉంది. "మనం జాతి మరియు రంగుల వివాదాలను అంతం చేసి, సార్వత్రిక సోదర భావాన్ని నెలకొల్పాలి" అని ఆయన అన్నారు. **(దున్యా కి మౌజుదా బెచాయిని కా ఇస్లాం క్యా ఇలాజ్ పేష్ కర్తా హై, అన్వర్-ఉల్-ఉలుమ్, వాల్యూం. 18, పేజీలు. 11-12)**

ఈ పుస్తకానికి సంక్షిప్త పరిచయం ఇది.

ఆ తరువాత వారు రజి మరొక పుస్తకం రాశారు, అణచివేతకు గురైన ప్రజలు మనల్ని కొట్టినా లేదా మనకు హాని కలిగించినా మనం వారికి సహాయం చేయాలి అనే ఆరోపణలకు ప్రతిస్పందిస్తూ వ్రాసారు.

ఢిల్లీకి చెందిన ఒక వార్తాపత్రిక చేసిన ప్రకటనకు ఇది పతిస్పందన. ఇతర ముస్లింలు తమతో సరిగా వ్యవహరించకపోయినా అహ్మదీలు పాకిస్తాన్‌కు మద్దతు ఇస్తున్నారని ఆ వార్తాపత్రిక రాసింది. అహ్మదీయులు పాకిస్తాన్ మద్దతు ఇస్తున్నారు అని అహ్మదీయులను రెచ్చగొట్టడం జరుగుతుంది. మరల ఇలా వ్రాసారు. "పాకిస్తాన్ ఏర్పడినప్పుడు, ముస్లింలు కాబూల్‌లో ఎలా వ్యవహరించారో అలాగే అహ్మదీయులతో వ్యవహరిస్తారు. అప్పుడు అహ్మదీలు మమ్ములను భారతదేశంలో కలుపుకొమ్మని అడుగుతారు" అని రాసింది. ఇది ఆ వార్తాపత్రిక అభిప్రాయం.

1947 మే 16న, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి మగ్రిబ్ నమాజ్ తర్వాత ఈ విషయంపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ ఇలా అన్నారు. "అణచివేయబడిన ప్రజలు మనల్ని కొట్టినా లేదా మనకు హాని కలిగించినా వారికి



EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 10. Thursday, 04 SEP 2025, Issue No - 36

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

సహాయం చేయడం మన విధి. మన శత్రువు మన పట్ల క్రూరంగా మరియు అన్యాయంగా ఉన్నప్పటికీ, మనము ఎప్పటికీ న్యాయంతో వ్యవహరిస్తాము" అని కూడా అన్నారు. హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి చేసిన ఈ ప్రసంగం ఖాదియాన్‌లో పుస్తక రూపంలో కూడా ప్రచురించబడింది. **(హమారా ఫర్జ్ హై కే హమ్ మజ్లూమ్ ఖౌమ్ కి మదద్ కరేం చాహే వో హుమేం మారేన్ యా దుఖ్ పోహాన్‌చాయేం అన్వర్-ఉల్-ఉలుమ్, వాల్యూమ్. 18, పేజీ. 19)**

హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి పాకిస్తాన్ ఏర్పాటుకు ఎందుకు మద్దతు ఇచ్చారు? అని ఈ రోజుల్లో కూడా, కొంతమంది అడుగుతుంటారు. ఈ ప్రసంగం దానికి ప్రతిస్పందనగా పనిచేస్తుంది. ఆ సమయంలో పరిస్థితుల ఆధారంగా, ముస్లింలకు సహాయం చేయడం అవసరం, మరియు జమాత్ ఎల్లప్పుడూ ముస్లింలకు సహాయం చేయడంలో ముందంజలో ఉంటుంది.

జమాత్ అణచివేతకు గురి అవుతుందనే విషయాన్ని హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఖండించలేదు. ఏది ఏమైనా, ఆ సమయంలో ముస్లింలకు సహాయం అవసరం ఉన్నది. కావున అహ్మదీలు వారికి మద్దతు ఇవ్వాలి. ఎందుకంటే మనం ముస్లింలకు మద్దతు ఇవ్వడం అవసరం.

పాకిస్తాన్ భవిష్యత్తుపై హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఒక ఉపన్యాసం ఇచ్చారు, దాని సారాంశం ఏమిటంటే, పాకిస్తాన్ ఏర్పడిన తర్వాత, పంజాబ్ రాజధాని లాహెూర్‌లో పాకిస్తాన్ భవిష్యత్తు అనే అంశంపై వారు రజి ఒక జ్ఞానోదయ ఉపన్యాసం ఇచ్చారు. ఇందుకు లాహెూర్‌లోని ప్రఖ్యాత పండితులు మరియు మేధావులు హాజరయ్యారు, వారు ఈ ఉపన్యాసాలకు తమ ప్రశంసలను వ్యక్తం చేశారు. మొదటి ఐదు ఉపన్యాసాలు లాహెూర్‌లోని మేనార్డ్ హాల్‌లో మరియు ఆరవ ఉపన్యాసం లాహెూర్ విశ్వవిద్యాలయంలో ఇవ్వబడ్డాయి. మరల ఇలా అన్నారు. డిసెంబర్ 7, 1947న లాహెూర్‌లోని మేనార్డ్ హాల్‌లో జరిగిన ఉపన్యాసం గురించి హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి సమయాభావం కారణంగా ఈ అంశంలోని కొన్ని అంశాలను కవర్ చేయలేకపోయారని చెబుతారు. అందువల్ల, ప్రజలకు ఎక్కువ ప్రయోజనం చేకూర్చడం కోసం, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఈ అంశాన్ని వారు రజి తమ జ్ఞాపకార్థం అల్ ఫజల్‌లో ప్రచురించారు. తరువాత, డిసెంబర్ 9, 1947న లాహెూర్‌లో ముద్రించబడిన డైలీ అల్ ఫజల్‌లో ఇది ప్రచురించబడింది. ఈ ప్రసంగంలో, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి అమూల్యమైన సూత్రాలను అందించారు మరియు వృక్షసంపద, వ్యవసాయం, పశువులు మరియు సంపద దృక్కోణం నుండి పాకిస్తాన్ ఎలా పురోగతి సాధించగలదో అనే విషయాలపై సలహాలు మరియు సూచనలను అందించారు. **(పాకిస్తాన్ కా ముస్తక్బిల్, అన్వర్-ఉల్-ఉలుమ్, వాల్యూమ్. 9, పేజీ. 8)**

ఈ ఉపన్యాసం బాగా ప్రాచుర్యం పొందింది.

ఇస్లామిక్ సంప్రదాయాలు లేదా ఇస్లామిక్ రాజ్యాంగం మరియు నిబంధనలు.

ఈ అంశంపై కూడ వారు రజి తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఖాదియాన్ నుండి లాహెూర్‌కు వలస వచ్చిన తర్వాత, పాకిస్తాన్ భవిష్యత్తు గురించి జరిగిన ఉపన్యాసాల శ్రేణిలో ఇది చివరిది. హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి లాహెూర్‌లోని యూనివర్సిటీ హాల్‌లో ఇస్లామిక్ సంప్రదాయాలు లేదా ఇస్లామిక్ రాజ్యాంగం మరియు నిబంధనలు అనే అంశంపై ఈ ఉపన్యాసం ఇచ్చారు, ముందు చెప్పినట్లుగా. ఈ ఉపన్యాసం అందరి ప్రయోజనం కోసం ఫిబ్రవరి 18, 1948న ఒక కరపత్రంగా ప్రచురించబడింది. ఇది ప్రస్తుతం అన్వర్-ఉల్-ఉలుమ్ వాల్యూమ్ 19లో ఉంది. ఈ ప్రసంగంలో, ఇస్లామిక్ సంప్రదాయాలను వివరిస్తూ, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి పాకిస్తాన్‌లో ఏ రకమైన రాజ్యాంగం లేదా సంప్రదాయాన్ని స్థాపించాలో వెలుగులోకి తెచ్చారు. "పాకిస్తాన్ రాజ్యాంగంలో, ముస్లింలు - మెజారిటీగా ఉంటారు . కావున పాకిస్తాన్‌లోని ముస్లింల చట్టాలు ఖురాన్ మరియు సున్నత్ ప్రకారం రూపొందించబడాలి. ఇందుకు విరుద్ధంగా చట్టాలను రూపొందించడం అనుమతించబడదని చెప్పే చట్టాన్ని ఆమోదిస్తే, ప్రభుత్వ వ్యవస్థలు పూర్తిగా ఇస్లామిక్ వ్యవస్థలు కాజాలవు. కాని ప్రభుత్వ కార్యకలాపాలు ఇస్లామిక్‌గా మారుతాయి. ముస్లింలకు సంబంధించిన దాని చట్టాలు కూడా ఇస్లామిక్‌గా మారుతాయి మరియు ఇస్లాం కోరేది అదే. హిందువులు, క్రైస్తవులు మరియు యూదులు ఇస్లాం ప్రకారం నడుచుకోవాలని ఇస్లాం చెప్పలేదు. వాస్తవానికి, ఇస్లాం ఇందుకు పూర్తి విరుద్ధం." **(దస్తూర్-ఎ-ఇస్లామి యా ఇస్లామి ఆయిన్-ఎ-అసాసి, అన్వర్-ఉల్-ఉలం, వాల్యూమ్. 19, పేజీలు. 10-11)**

ఇస్లాం ప్రతి మతానికి మరియు ప్రతి వ్యక్తికి స్వేచ్ఛను ఇస్తుంది.

నేడు, ఈ ప్రజలు ఇస్లామిక్ దేశంలో ఇస్లామిక్ రాజ్యాంగం మరియు చట్టాలు స్థాపించబడ్డాయని చెబుతారు, అయితే ఆచరణాత్మకంగా, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి దానిని ప్రారంభించి దాని కోసం తన సూచనలను ఇచ్చారు. ఇస్లాం పేరుతో అన్యాయాలు జరుగుతాయి, అయితే నేను చెప్పినట్లుగా ఇస్లామిక్ బోధనల ప్రకారం వ్యవహరించడం మరియు ఆ బోధనలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రూపొందించడం వైపు వారు రజి దృష్టిని ఆకర్షించారు. నేటి మతాధికారులు చెప్పినట్లుగా అహ్మదీలు ఇస్లాంను వ్యతిరేకిస్తే, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఈ సలహా ఇవ్వాల్సిన అవసరం ఏమిటి మరియు దీనిపై దృష్టిని ఆకర్షించాల్సిన అవసరం ఏమిటి? ఏదేమైనా, ఈ రోజుల్లో, మతాధికారులు అని పిలవబడే వారు దేశాన్ని బందీగా ఉంచడానికి ప్రయత్నిస్తున్నారు. వారి దుష్ట కుట్రల నుండి దేశాన్ని రక్షించి, దేశాన్ని విజయ మార్గంలోకి తీసుకురాగల సరైన మనస్సు గల వ్యక్తిని సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తీసుకురాగలడు.

తరువాత ఒక గ్రంథం ఉంది: "మనం ప్రపంచంలో స్థాపించబోయే ఇస్లామీయ భవనంలో పాకిస్తాన్ ఒక ఇటుక." క్వెట్టా పాకిస్తాన్ లోని టౌన్ హాల్‌లో హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి చేసిన ఉపన్యాసం ఇది. పాకిస్తాన్ ఏర్పడిన తరువాత, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి లాహెూర్‌లో "పాకిస్తాన్ భవిష్యత్తు" అనే అంశంపై ఆరు ఉపన్యాసాలు ఇచ్చారు. దీని తర్వాత కొద్దిసేపటికే, వారు రజి పశ్చిమ పాకిస్తాన్‌లోని వివిధ మధ్య పట్టణాలను పర్యటించి, పాకిస్తాన్‌ను ఎలా బలోపేతం చేయాలనే అంశంపై వేలాది మంది పాకిస్తాన్ పౌరులను ఉద్దేశించి ప్రసంగించారు, తన లోతైన జ్ఞానం మరియు నిర్మాణాత్మక దృక్పథం ద్వారా వారికి వివరించారు. జూన్ 1948లో, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి క్వెట్టాకు ప్రయాణించారు, అక్కడ వారు రజి సమగ్రమైన మరియు జ్ఞానోదయం కలిగించే బహిరంగ ఉపన్యాసాలు ఇచ్చారు, దీనిలో వారు రజి పాకిస్తాన్ నివాసితులందరి ప్రయోజనం కోసం జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన ముఖ్యమైన విషయాలను ఎత్తి చూపుతూ, దేశం పట్ల వారి బాధ్యతలను చాలా వివరంగా వివరిస్తూ వారికి సలహాలు ఇచ్చారు మరియు తన ఉత్సాహభరితమైన ప్రయత్నం మరియు ప్రేమతో నిండిన మాటల ద్వారా,వారు రజి అపరిమితమైన విశ్వాసం మరియు అచంచలమైన నిబద్ధత వందల వేల నిరాశ మరియు దుఃఖంతో ఉన్న హృదయాలలో కొత్త స్ఫూర్తిని మరియు జీవితాన్ని నింపాయి. ఈ ప్రసంగాన్ని హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి జూలై 4, 1948న క్వెట్టా టౌన్ హాల్‌లో "పాకిస్తాన్ మరియు దాని భవిష్యత్తు అవకాశాలు" అనే అంశంపై చేశారు. ఇది మార్చి 23, 1956న అల్ ఫజల్‌లో ప్రచురించబడింది మరియు ప్రజలపై గణనీయమైన ప్రభావాన్ని చూపింది. **(పాకిస్తాన్ ఏక్ ఈంట్ హై ఉస్ ఇస్లామి ఇమారత్ కి జిస్సే హమ్నే దున్యా మైన్ ఖాయిమ్ కర్నా హై, అన్వర్-ఉల్-ఉలుమ్, వాల్యూమ్. 19, పేజీ. 19)**

ఇది పాకిస్తాన్ పురోగతి మరియు దాని ఏకీకరణ అనే అంశంపై అమూల్యమైన సలహా. సర్గోధాలోని అహ్మదీయ జమాత్ 1949 నవంబర్ 11న కంపెనీ బాగ్‌లో "పాకిస్తాన్ పురోగతి మరియు దాని ఏకీకరణ" అనే అంశంపై ఒక బహిరంగ సమావేశాన్ని నిర్వహించింది. ఆ రోజుల్లో మనము అలాంటి సమావేశాలను నిర్వహించగలిగాము, కానీ ఇప్పుడు మనము తర్బియాతి నైతిక శిక్షణకు సంబంధించిన సమావేశాలను కూడా నిర్వహించలేక పోతున్నాము. ఈ సమావేశం ఒక ప్రత్యేకతను సంతరించుకుంది, ఎందుకంటే ఈ సందర్భంగా హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి సర్గోధా మరియు దాని పరిసరాలలోని వేలాది మంది అహ్మదీలు మరియు అహ్మదీయేతరులకు తన అమూల్యమైన సలహా మరియు మార్గదర్శకత్వం ఇచ్చిన మొదటి సందర్భం ఇది. ఈ సందర్భంగా ప్రయోజనం పొందడానికి వారు గుమిగూడారు. ఇస్లామిక్ ఆదేశాలను పాటించాలని మరియు పాకిస్తాన్‌ను మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని వారు రజి వారికి సూచించారు. ప్రేక్షకులు ప్రారంభం నుండి చివరి వరకు హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ప్రసంగంలో మునిగిపోయారు మరియు వారు దానిపై చాలా ఆసక్తి చూపారు.

పాకిస్తాన్ భద్రత మరియు రక్షణ గురించి జాగ్రత్తగా ఉండటం గురించి హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా సలహా ఇచ్చారు: "'ఓ దేవా, ఈ దేశాన్ని మాకు ప్రసాదించు' అని మనమే ప్రార్థించాము, ఇప్పుడు దాని స్థాపన మరియు పురోగతిని నిర్ధారించుకోవడం మన చేతుల్లో ఉంది. మన విధులను అర్థం చేసుకోవడంలో మనం విఫలమైతే, ఈ జీవితంలో మరియు తదుపరి జీవితంలో మనం అవమానాన్ని అనుభవిస్తాము. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇలా తెలిపాడు: 'నీ కోరిక మేరకు నేను ఈ దేశాన్ని నీకు ప్రసాదించాను. కానీ నువ్వు దానిని నాశనం చేశావు.'"

నేడు మత గురువులు చేస్తున్నది ఇదే మరియు దాని విధ్వంసానికి కారణమవుతున్నారు. పాకిస్తాన్ ఆదాయాన్ని పెంచడానికి, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి సమాజంలోని అన్ని వర్గాలకు నిజాయితీగా **(7వ పేజీలో చదువుము)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz